వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో పాల్గొన్నా చిత్రం
–చిలకలూరిపేట,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :

విజయవాడ VIJAYAWADA	సంపుటి : 24	సంచిక : 245	ది. 6-12-2025	శనివారం	పేజీలు : 8	వెల : రూ.1/-
	Vol.No : 24	Issue No : 245	Date : 6-12-2025	Saturday	Pages : 8	Rs.1/-

తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా.. అవసరమైతే ఢిల్లీతో కొట్లాడతా: రేవంత్ రెడ్డి

- రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని రేవంత్ రెడ్డి హామీ
- ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీనైనా ఎదుర్కొంటానని వ్యాఖ్య
- నిధులు ఇవ్వకుంటే కొట్లాడుతానన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తానని, అవసరమైతే ఢిల్లీతోనైనా పోరాడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీనైనా ఎదుర్కొంటానని, నిధుల కోసం వెనుకాడేది లేదని తేల్చి చెప్పారు.ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి నిధులు అడగడం, అనుమతులు కోరడం ముఖ్యమంత్రిగా తన బాధ్యత అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయాల కోసం ఎంత దూరమైనా వెళ్లే ఓపిక, వయస్సు తనకు ఉన్నాయని, సమస్యను వివరించే పరిజ్ఞానం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు.

'కలలకు రెక్కలు' పథకంతో విదేశీ విద్యకు సహకారం

- పావలా వడ్డీకే విదేశీ విద్య రుణాలు
- త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్షిప్ సమ్మిట్
- మూడేళ్లల్లో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే గుర్తింపు దక్కాలి
- పిల్లల్లో నైపుణ్యాలను గుర్తించాలి... మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలి
- ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్
- విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తోన్న మంత్రి లోకేష్‌కు అభినందనలు
- మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- భామిని ఏపీ మోడల్ స్కూలును పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు

పార్వతిపురం మన్యం జిల్లా, భామిని,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : విద్యార్థుల ఉన్నత విద్యకు, విదేశీ విద్యకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనికోసం 'కలలకు రెక్కలు' పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. విదేశీ విద్య కోసం ఎంత ఖర్చు అవుతుందో అంత మేర పావలా వడ్డీకే రుణం ఇప్పిస్తామని సీఎం ప్రకటించారు. ఉన్నత, విదేశీ విద్య అభ్యసించాలనే కోరికలు, ఆశలను విద్యార్థులు చంపుకోవాల్సిన అవసరం లేదన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0 కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించారు. ఈ జిల్లాలోని పాలకొండ నియోజకవర్గం, భామిని గ్రామంలో ఏపీ మోడల్ హైస్కూల్లో జరిగిన పీటీఎం 3.0 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరెంట్, టీచర్, విద్యార్థులతో సీఎం మాట్లాడారు. మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన వివిధ ల్యాబ్స్ ను పరిశీలించారు. అలాగే క్లిక్కర్ టూల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి బోధన చేస్తున్నారనే అంశాన్ని స్వయంగా పిల్లలతో కలిసి కూర్చుని చూశారు. ఈ సందర్భంగా భామిని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో ఎవ్వరూ ఊహించని ఫలితాలు వస్తాయి... దీనికి అందరూ సహకరించాలి. మూడేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ చేసేలా ఆంధ్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెస్తానని మంత్రి లోకేష్ చెప్పారు. పిల్లలను సానబెడితే అద్భుతాలు సాధిస్తారు. విద్యలో పిల్లల బలాబలాలు తెలుసుకునేందుకు... దానికి అనుగుణంగా విశ్లేషించుకుని స్కైమౌంటెన్, స్టీమ్ అనే మూడు రకాలుగా వర్గీకరించారు. క్లిక్కర్ అనే విధానం పిల్లలను మరింత ఆసక్తిగా చదువుకునేలా చేస్తోంది. నేను అనుకున్నదానికంటే విద్యా విధానం మెరుగ్గా ఉంది. పిల్లలు కూడా వాటిని అందిపుచ్చుకుంటున్నారు. పరీక్షలు జరిగిన తర్వాత సమర్థత తెలుసుకోవడం కాకుండా... ఎప్పటికప్పుడు పిల్లల చదువును విశ్లేషించేలా క్లిక్కర్ బాగా పని చేస్తోంది. పిల్లలు మట్టిలో మాణిక్యాలు... సరైన గైడెన్స్ ఉంటే ఏదైనా సాధించగలరు. అంధ క్రికెట్ క్రీడాకారిణి కరుణ కుమారి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని అంధ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ను సాధించింది. విద్యా విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది... నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోంది. అందుకే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాం. అంతే కాకుండా... ఈ తరహా సమావేశాల్లో అందరూ పాల్గొంటున్నాం. పల్నాడులో మెగా పీటీఎంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. అలాగే ప్రజా ప్రతినిధిలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.'అని ముఖ్యమంత్రి చెప్పారు.

కష్టంగా కాదు... ఇష్టంగా చదవండి.. 'ఒకప్పుడు పిల్లలు భారం అనుకునేవారు... కానీ ఇప్పుడు పిల్లలే ఆస్తి, పిల్లలే శ్రీరామ రక్ష, పిల్లలే భవిష్యత్. మధ్యాహ్న భోజనం నుంచి స్టూడెంట్ కిట్స్ వరకు నాణ్యత పెంచాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, నాణ్యతతో అందిస్తున్నాం. స్టూడెంట్ కిట్లపై పార్టీ రంగులు, చిహ్నాలు, ఫొటోలు లేకుండా అందిస్తున్నాం. విలువలతో కూడిన సమాజాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నాం. దానికి సహకరించాలని చాగంటి కోటేశ్వరరావును కోరాం చాగంటి ప్రవచనాల ద్వారా విలువలను విద్యార్థులు చక్కగా అర్థం చేసుకుంటున్నారు. గతంలో టీచర్లకు చాలా యాప్ లు ఉండేవి. ఇప్పుడు అలాంటి ఇబ్బందులను తొలగించాం. శనివారం నో బ్యాగ్ డే... ఆడుతూ పాడుతూ విద్యార్థులకు నచ్చిన పని చేస్తున్నారు. 24 గంటలు రుద్దితే చదువు అబ్బదు.. ఇష్టంతో తక్కువ సమయం చదివినా రాణిస్తారు. చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. పైనింగ్ స్టార్స్ పేరుతో ప్రతిభా అవార్డులు ఇస్తున్నాం. విద్యలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు క్లస్టర్ అప్రోచ్ ద్వారా ప్రయత్నిస్తున్నాం.

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాలని ఆహ్వానం

అమరావతి,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ను ఆ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ లో జరప తలపెట్టిన ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను దావోస్ సమ్మిట్ తరహాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు సదస్సుకు హాజరవుతున్నట్టు ముఖ్యమంత్రికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు.

ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ XIII వ అదనపు జిల్లా జడ్జి కోర్టు

M.V.O.P. No. 264/2025

Between :-
Boyi Kondamma in Others ... Petitioners
And
Y. Koti Surya Prakasharao And 2 Others ... Respondents

Respondent No. 1 :
Y. Koti Surya Prakasharao, S/o. Venkateswararao, Hindu, Aged about 65 Years, Driver of Car Bearing No. AP 39 SC 8145, R/o. D.No. 1-277, Main Road, Vuyyuru, Krishna District.-521165

Respondent No. 2 :
Yenduri Siva Naga Mallikharjunarao, S/o. Y. Koti Surya Prakasharao, Hindu, Aged about 42 Years, Owner of Car Bearing No. AP 39 SC 8145, R/o. D.No. 12-395, KCP Back Side Gate, Vuyyuru, Krishna District. - 521165

పై నెంబరు M.V.O.P. No. 264/2025 లో మీరు రెస్పాండెంట్ నెం. 1 మరియు 2 అయి ఉన్నారు. మీ హాజరు నిమిత్తం ది. 23-12-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజున మీరు గాని, మీ తరపున లాయరు గారు గాని పై కోర్టు వారి యెదుట ఉదయం గం. 10-30 ని.లకు హాజరు కావలసి ఉన్నది. లేని పక్షంలో మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును.

వాయిదా : 23-12-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాయపాటి వెంకట లక్ష్మీ నరసింహారావు
పిటిషనరు తరపున న్యాయవాది
శ్రీ శారదా టవర్స్, శేషాద్రి శాస్త్రి వీధి, గవర్నరుపేట, విజయవాడ-2.
05-12-2025

కోర్టు ప్రకటన

BEFORE THE HONERABLE IV th ADDTIONAL DISTRICT JUDGE-CUM- FAMILY COURT AT VIJAYAWADA
F.CO.P No.240/2024

BETWEEN:-
Mannem (Yaram) Sesha Ratnam @ Rani Hindu, aged about 34 years, R/o presents protection, door No 3-4-11/A, RR Nagar, Vidhyadhara puram, Vijayawada-12. ....Petitioner
AND
Yaram Sitha Ram s/o Y.Venkateswara Rao Hindu, aged about 35 years, R/o Sindhoora arch apartments, 3rd floor, Opp.twills godown, Near Asian paints Godown, Prasadampadu, Vijayawada Rural. NTR District. .....Respondent

పై కోర్టులో పై నెంబరు ఎఫ్.సి.ఒ.పి నెం: 240/ 2024 శ్రీ ప్రిన్సిపల్ ఫ్యామిలి జడ్జి వారి కోర్టు నందు రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం మీ వాదనలు వినిపించు కొనుటకు ది. 23-12-2025 నకు వాయిదా వేసినారు. కావున నదరు తేది న 10-30ని॥లకు మీరు గాని మీ తరుపున న్యాయవాది గారు గాని హాజరై తమకు గల అభ్యంతరాలు తెలుపుకొనగలరు. లేనిచో మీ వరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది

ఇట్లు :
Mannem (Yaram) Sesha Ratnam @ Rani (petitioner) R/o presents protection, door No 3-4-11/A, RRNagar, Vidhyadhara puram, Vijayawada-12.

గ్రామీణ ప్రజల ఆరోగ్యానికే కూటమి తొలి ప్రాధాన్యత

- అద్దంకి పరిధిలో 38 సబ్ హెల్త్ సెంటర్లు మంజూరు
- వైసీపీ హయాంలో ప్రజారోగ్యం కాగితాలకే పరిమితం
- ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి అడుగులు
- అనుసంధానానికే పేరెంట్స్, టీచర్స్ మీటింగ్
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అద్దంకి,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరులో ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్య కుమార్ తో కలిసి శుక్రవారం మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ముందుగా ఇరువురు మంత్రులు సంతమాగులూరు లో రూ.1.66 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసుకున్న సంతమాగులూరు సచివాలయం %-% 2 ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ తరువాత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. సంతమాగులూరుతో పాటు అద్దంకి, కొరిశపాడు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పూర్తయ్యిందని, వాటిని కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని ప్రకటించారు. అదే విధంగా ఏల్చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ఏల్చూరులోనూ పీ.హెచ్.సీ నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు.

డయాలసిస్, ఎయిడ్స్ రోగులకు అద్దంకిలోనే సేవలు.... అడిగిన వెంటనే ప్రాథమిక వైద్య కేంద్రాలకు నిధులు మంజూరు చేసిన సహచర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి గొట్టిపాటి, అద్దంకి పరిధిలో మంజూరు అయిన 38 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. సబ్ సెంటర్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణను వెంటనే పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా సబ్

దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

- గత ఏడాది తల్లికి వందనం క్రింద 67.50 లక్షలు మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ 10 వేల కోట్లు అందజేశాము.
- మెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశాలు విద్యార్థులు బంగారు భవిషత్తుకు పునాది.
- రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధే మాలక్ష్యం.
- యువతకు స్ఫూర్తిని కలిగించేలా ప్రధాతలు పేర్లతో ప్రభుత్వ పథకాలు .
- రూ 97.40 లక్షలతో పాఠశాల ల్యాబ్లు, మౌళిక వసతుల భవనాలు ప్రారంభోత్సవాలు.
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

ఏలూరు/నూజివీడు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : నూజివీడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికలు) ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పిటియం 3.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. మెగా పేరెంట్స్ - టీచర్స్, విద్యార్థినులుతో మమేకం అయ్యి విద్య, పాఠశాలలో ఉన్న మౌళిక సదుపాయాలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజనపథకం, తదితర విద్యాపథకాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రూ 97.40 లక్షలతో (పియంయస్ హెచ్ఆర్ఐ) నిధులతో బాలికల గ్రంథాలయం,కెమిస్ట్రీ, సైన్స్, బయాలజికల్ ల్యాబ్లు, ప్లే గ్రౌండును, పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముందుగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తల్లితండ్రులు, టీచర్లు ఆత్మీయ సమావేశాలు పండుగ వాతావరణంలో విజయవంతంగా జరుగుతున్నాయన్నారు.విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తు చేసేలా విద్యా రంగంలో విశేష సేవలందించిన వ్యక్తులు పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి, వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఆస్తి విద్యార్థిని, విద్యార్థులేనని అన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్రకీలకం అని, దేశానికి, రాష్ట్రానికి ఆస్తి విద్యార్థిని, విద్యార్థులదే అన్నారు. గత ఏడాది తల్లికి వందనం క్రింద 67.50 లక్షలు మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ 10 వేల కోట్లు అందజేశామని అన్నారు. మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశాలు విద్యార్థులు బంగారు భవిషత్తుకు పునాది అన్నారు. గత సంవత్సరం లో తల్లితండ్రులు, టీచర్లు, విద్యార్థులు 2.28 కోట్ల మంది ఆత్మీయ సమావేశంలో పాల్గొని, గిన్నిస్ బుక్కులో రికార్డు నమోదు అయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రాజకీయ నాయకులు ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేశామన్నారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం, విద్యకు సంబంధించిన సమావేశాలు, జాబ్ మేళాలు తప్ప మరే ఇతర కార్యక్రమాలు నిర్వహించ వద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామని అన్నారు. రాజకీయ కార్యక్రమాలకు, రాజకీయాలకు మన పిల్లలను దూరంగా ఉంచాలని హితవు పలికారు. విద్యతోపాటు నైతిక విలువలూ ముఖ్యమేనని, ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్ళినా మీరు చదువుకున్న పాఠశాలను మర్చిపోవద్దని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజన పథకం క్రింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాలు ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తూ, నైతిక విలువలు సంబంధించినవి మాత్రమే ఉపాధ్యాయులు చెప్పాలని , ఇతర పనులు చెప్పవద్దని సూచించారు. 01 నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర స్టూడెంటు కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో డియస్ సి ద్వారా ఒక్క ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయలేదని, మన ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులు తగ్గట్టుగా విద్యా బోధనకు 16,347 టీచర్లను నియమించామని అన్నారు. మహిళలను గౌరవించడం చిన్నవయస్సు నుండే నేర్పించాలని అన్నారు. బాలికలను, మహిళలను చులకనగా చేసే పదాలు వాడకూడదని అన్నారు. ఎక్కడా కూడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, జిల్లాలో జీరో శాతం నమోదుకావాలని అన్నారు.

న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు అయ్యేవరకు పోరాడుతాం

–ఆంధ్ర రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షులు ఏ.కే. భాషా

విజయవాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : గత మూడు రోజుల నుంచి విజయవాడ ధర్నా చౌక్ లో చౌక్ లో ఆంధ్ర రాష్ట్ర న్యాయవాదులు అందరూ న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు కోసం ధర్నాను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్ర నలుమూలల నుంచి అనేకమంది న్యాయవాదులు హాజరై వారి హక్కుల కోసము న్యాయవాదుల పరిరక్షణ చట్టం కోసము 50 గంటల ఆమరణ నిరాహార దీక్షను చేశారు. ఈ కార్యక్రమానికి ఈరోజు ఆంధ్ర రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షులు మరియు బెజవాడ బార్

అధ్యక్షుడు ఎ కె బాష హాజరై దీక్ష చేస్తున్న న్యాయవాదులకు సంఘీభావం తెలియజేసి న్యాయవాదులు పరిరక్షణ చట్టం కోసం ఏపీ స్టేట్ బార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్ కి రిప్రజెంటేషన్ ఇచ్చామని దానికి సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. వాటికోసం కమిటీని కూడా వేసామని న్యాయవాదులు పరిరక్షణ చట్టం అమలు అయ్యే వరకు పోరాడుతామని, ఈ విధంగా హక్కుల కోసం పోరాడే వారికి మద్దతు ఇస్తామని తెలియజేశారు.

తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం

తిరువూరు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో హెచ్ఎం రాజు ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు హెచ్ఎం రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టకుంతంగా మెగా పేరెంట్స్ 3.0 రాష్ట్రంలో అన్ని స్కూల్స్ లో కాలేజీలలో నిర్వహించటం జరుగుతుంది ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం పిల్లల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు తరచూ ఇంట్రాక్ట్ అవుతూ పిల్లల చదువు ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు వివరించటం ముఖ్యంగా 3.0 పిల్లల చదువు ఎలా ఉంది వారి చదువుల మార్కులు ఎలా వస్తున్నాయి అవన్నీ తల్లిదండ్రులు తెలియజేయటం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులకు అసెస్మెంట్ బుక్కులు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చి ఇంటి వద్ద పిల్లలు చదివించడంలో తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని పిల్లల తల్లిదండ్రులు కూడా వారి సహాయ సహకారాలు ఉపాధ్యాయులకు అందించాలి ఎందుకు కోరుతున్నామంటే పిల్లలు అభివృద్ధి పథంలో నడవాలి తల్లిదండ్రుల బాధ్యత గొప్పది తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు నైతిక విలువలు కుటుంబ సంబంధాలు కుటుంబ విలువలు తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు నేర్పాలని హెచ్ఎం రాజు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు

ముగిసిన కె.వి.ఆర్ మెగా పేరెంట్స్ లెక్చరర్స్ మీట్ 3.0

విస్సన్నపేట,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 5 శుక్రవారం ఉదయం విద్యా సంస్కరణలలో భాగంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 3.0 కార్యక్రమం ఏర్పాటుకు ఆదేశాలు ఇవ్వటం ప్రయోజనకరం మరియు ప్రణాళిక సిద్ధమని కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ అధినేత కే వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్) తెలియజేశారు. సమావేశానికి హాజరైన తల్లితండ్రులకు ప్రతి విద్యార్థి పురోగతిని ఆయన వివరించారు. ఈ మెగా సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు లెక్చరర్ లు కాలేజీ సిబ్బంది పెద్దలు పాల్గొన్నారు. తాము నిర్వహించిన పరీక్షలు వారి పిల్లల ప్రోగ్రెస్ తెలియజేశారు. పిల్లల విద్యాభివృద్ధి సామాజిక నైపుణ్యాలు భావోద్వేక సమతుల్యత మేధో సామర్థ్యాలు సైన్స్ ప్రయోగాలలో వారి ప్రతిభ ఆటలలో రాణించటం వంటి అనేక అంశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం పిల్లల సమగ్ర వికాసాన్ని అంచనా వేయటానికి ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. హాజరైన పెద్దలు పలువురు ప్రసంగించారు.

జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించండి

- ఎంపీ హరీష్ బాలయోగి

అమలాపురం,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. ఢిల్లీ లోని గడ్కరీ కార్యాలయంలో కలసి జిల్లాలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లాన న్నారు. రావులపాలెం నుంచి అమలాపురం వరకు నూతనంగా నిర్మించ తలపెట్టిన జాతీయ రహదారి రూపకల్పన పనులను వేగవంతం చేయాలని కోరినట్లు తెలిపారు.అలాగే యానాం – సుకరపాలెం వద్ద జాతీయ రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యను పరిష్కరించాలని కోరారన్నారు. 216 A జాతీయ రహదారిలో జొన్నాడ, ఇతర ప్రాంతాల్లో ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని మంత్రి గడ్కరీని కోరినట్లు ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

ఈ నెల 18 న మైలవరం ఎన్జీజివోస్ యూనిట్ ఎన్నికలు

- ఈ నెల 10న నామినేషన్ల స్వీకరణ
- ఎన్నికల అధికారి యం. రాజుబాబు

మైలవరం,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ మైలవరం తాలూకా యూనిట్ కు ఈ నెల 18న ఎన్నికలు నిర్వహిస్తున్నామని, 10న నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఎన్నికల అధికారి,యం. రాజుబాబు ప్రకటనలో తెలిపారు. ఏపీ ఎన్జీజీఓస్ అసోసియేషన్ మైలవరం తాలూకా కు ఎన్నికలకు సంబంధించి ఈనెల 6 వ తేదీన ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని ఆయన తెలిపారు. డిసెంబర్ 10 న మైలవరం ఆర్ అండ్ బి గెస్ట్ నందు నామినేషన్లుస్వీకరించడంజరుగుతుందన్నారు. తాలూకా యూనిట్ కు సంబంధించి ఒక అధ్యక్షుడు ఒక సహధ్యక్షులు ఒక కార్యదర్శి,ఒక కోశాధికారి మూడు ఉపాధ్యక్షులు మూడు సంయుక్త కార్యదర్శిలు ఒక మహిళ సంయుక్త కార్యదర్శి కలిపి మొత్తం 11 పోస్టులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నామినేషన్లు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం12.30 వరకు స్వీకరిస్తామని, అనంతరం అదేరోజు నామినేషన్ల పరిశీలన, అర్హుల జాబితా ప్రకటిస్తామని నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు .ఒక పోస్ట్ కు ఒక్కరు మాత్రమే నామినేషన్లు వేసినట్లయితే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం జరుగుతుందని, ఏదైనా పోస్టుకు ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు వచ్చినట్లయితే ఈనెల 18 న ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. అదేరోజు కౌంటింగ్ ఫలితాలను కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు. సహాయ ఎన్నికల అధికారిగా కంచికచర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడు కె శివారెడ్డి ను, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షుడు జి రామకృష్ణను జిల్లా అధ్యక్షులు డి సత్యనారాయణ రెడ్డి నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

అంబరాన్ని అంటిన విస్సన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ పిటిఎం సంబరాలు

విస్సన్నపేట,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు దాతల సహకారంతో ఆధునికతను జోడించి రీ మోడల్ చేసిన పి టి యం కార్యక్రమంలో భాగంగా స్థలదాత దివంగత కావలి శంకరరావు వారసులచే ప్రారంభింపజేశారు. 24 లక్షల 50 వేల రూపాయలు విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు ఉన్న శిలాఫలకాన్ని డాక్టర్ వెంకటేశ్వరరావు, లయన్ జక్కవరపు లయన్ జగ్గవరపు రంగారెడ్డి, వల్లభనేని వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు, కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, 1981- 82 పూర్వ విద్యార్థులు, కాట్రగడ్డ రవి చంద్, కంభంపాటి బద్రీనాథ్, వాకర్స్ యూనియన్ కమిటీ సభ్యులు తదితరులు ఆవిష్కరించారు. సరస్వతి దేవి విగ్రహానికి ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్, మహాత్మా గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు పూలమాలలు వేశారు. దాతలు పలు గదులను ప్రారంభించారు. అనంతరం ప్రారంభమైన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో చిన్నారులు నృత్యంలతో అలరించారు. కార్యక్రమ ప్రారంభంలో అతిథులను కోలాట నాట్య కార్యక్రమంతో పువ్వుల జల్లుల మధ్య ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో దాతలను సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో పట్టు వస్త్రాలతో ఘన సన్మానం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో స్థలదాత కీర్తిశేషులు కావలి శంకరరావు చిత్రపటానికి అందరూ నివాళు లర్పించారు. ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంఈఓ సుధాకర్ మరియు శంకరరావులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, పట్టణ టిడిపి అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు నెక్కలపు వెంకట కుటుంబరావు, బిజెపి మండలాధ్యక్షుడు మధుబాబు, సహకార సంఘం అధ్యక్షులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్, 1981 82 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు కోట మధు, ఎన్ వాణిశ్రీ,శివరామకృష్ణ, లయన్ జాన్ బాబు,అప్పారావు అబ్బినేని కృష్ణ, సర్వేశ్వరరావు,వాకర్స్ యూనియన్ సభ్యులు కంచర్ల శ్యామ్, శ్రీరామ్, నాగు బండి రాఘవేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నాటి పూర్వ విద్యార్థిని నేటి ప్రధానోపాధ్యాయురాలు రంగా శోభారాణి అధ్యక్షత వహించారు. 1949 వ సంవత్సరంలో నాడు కావలి శంకరారావు స్థలదాతగా గుత్తా జగపతి నాయుడు చలసాని హనుమంతరావు కుటుంబాలు హై స్కూలు నిర్మాణానికి మూల స్తంభాలుగా నిలిచారని 76 సంవత్సరాల తర్వాత ఇదే హైస్కూలను నమూనా మారకుండా అత్యాధునిక సౌకర్యాలతో ఫస్ట్ ఫ్లోర్ అడుగు ఎత్తు పెంచి గ్రానైట్ వేయటం అనే కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల రూపంలో డాక్టర్ వెంకటేశ్వరరావు నెక్కలపు శ్రీకృష్ణుని రూపంలోనూ లయన్ జగ్గవరపు రంగారెడ్డి అర్జునుడు రూపంలోనూ వారిద్దరూ కృష్ణార్జునులై జిల్లా పరిషత్ హై స్కూల్ ను హరిత బృందావనం చేశారని సర్వత్రా కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు ఆటలకు అణువుగా 6 అంగు ళాలు పాత మట్టి తీసివేసి గ్రావెల్ ఏర్పాటు చేశారని అదే సమయంలో లక్ష రూపాయల నిధులతో ఐరన్ గేటు ప్రధాన ద్వార%శీ% ఏర్పాటు చేశారని నిరంతరం మురికి నీరు నిలిచిపోయే డ్రైనేజీ స్థానంలో నేను నిలవకుండా ప్రత్యేక డ్రైనేజీ కట్టి పటిష్టమైన బిళ్ళలు వేయడం జరిగిందని నర నారాయణులు వలె వారిద్దరికి మాత్రమే సాధ్యమైందని అన్నారు. ప్రవాస భారతీయుడు వల్లభనేని గిరిబాబు విద్య వైద్య రంగాలతో పాటు బడులు, గుడిలు మసీదులు చర్చిలు అభివృద్ధికి ఎడమ చేతికి తెలియకుండా కుడి చేతితో చేసిన దానాలు ఎన్నో ఉన్నాయని మూడు సంవత్సరాలుగా మండలంలో అభివృద్ధికి ఆర్థిక చేయూతనిస్తూ భరోసా ఇచ్చిన యంగ్ డైనమిక్ టిడిపి యూత్ లీడర్ మన మండలంలో ఉండటం మనకు గర్వకారణం అని అభినందిం చారు. జగ్గవరపు రంగారెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరావు దంపతులతో పాటు దాతలు అందరిని హై స్కూల్ తరఫున హెచ్ఎం రంగా శోభారాణి ఘనంగా సన్మానించారు.

తొర్లికొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ

నందిగామ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : తొర్లికొండ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని మున్సిపల్ కమిషనర్ చైర్మన్ కే లోవరాజు అన్నారు. శుక్రవారం స్థానిక బాబు జగజ్జీవన్ రామ్ భవన్ లో తొర్లికొండ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ కార్మికులు 150 మందికి 150 రగ్గులను కమిషనర్ లోవరాజు చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా సేవ మార్గంలో నడవాలని కోరారు.ట్రస్ట్ చైర్మన్ తొర్లికొండ వెంకట్రావు, సీతారామయ్య లను ఆయన అభినందించారు.ప్రస్తుత సమాజంలో నేను నా కుటుంబం అని మాత్రమే ఆలోచిస్తున్న రోజుల్లో ఇలా ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఘనమైన కీర్తిని సంపాదించుకోవడమేనని కొనియాడారు.గత పది సంవత్సరాలుగా తొర్లికొండ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లతోపాటు వికలాంగులకు ట్రై సైకిళ్లు వృద్ధాశ్రమాల్లో కొన్నిచోట్ల రూములు ఏర్పాటు చేయటం,స్కూల్ లలో బోర్లు వేయించడం, పుష్కర సమయాలలో, కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎన్నోచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించటం,వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించామని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ,బండారు కేదార్నాథ్ శర్మ,మందడపు సీతారామయ్య,కోప్పుఅనంత సాయి, వై ఎస్ ఎన్ బాబు,నల్లని రాఘవ, ప్రకాష్. మోహన్. పులిపాటి లక్ష్మణరావు,మ-ఎనుగంటి కామేశ్వరరావు,గోపు సుబ్రహ్మణ్యం,మారం అమరయ్య,పబ్బతి సీతారామ గుప్త,తుటారి కృష్ణ,ఎర్రగొర్ల లక్ష్మణ్,మురుమూరు శివ, రజియా బేగం,లక్ష్మీ,నవీన్,కొట్టే బద్రి,చల్ల గాంధీ,మారం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణా, పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి

అమలాపురం,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉచిత ఇసుక పాలసీకి అనుగుణంగా ఇసుక త్రవ్వకాలు, రవాణా,పంపిణీ ప్రక్రియలను పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సజావుగా ఇసుక సరఫరా నిర్వహించాలని జిల్లా కలెక్టరు ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం స్థాని కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమా వేశం కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టరు చైర్మన్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. దీనిలో ప్రధానంగా ప్రస్తుత ఇసుక నిల్వలు, ఇప్పటి వరకు నిర్వహించిన లావాదేవీలు,ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థ, రవాణా నియంత్రణ, అక్రమ తవ్వకాలపై చర్యలు వంటి అంశాలపై కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. . మ్యాప్ లో ఆధారంగా ఇసుక నిల్వలా ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాన్ని అవసరాలను దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత నిస్తూ, ప్రభుత్వ మార్గదర్శ కాలు మరియు చట్టాల ప్రకారం సక్రమంగా చర్యలు తీసుకో వడమే కమిటీ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఇసుక నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయా లని జిల్లా కలెక్టరు సూచించారు. ప్రస్తుతం స్టాక్ యార్డులలో ఉన్న ఇసుక నిల్వలను సమీక్షించి అనుమతు లతో కొనసా గుతున్న 9 ఇసుక రీచులను ఈనెల 15 వ తేదీ నుండి తిరిగి ఇసుక తవ్వకాలు పున: ప్రారంభించాలని ఆయన భూగర్భ గనుల శాఖ అధికా రులు ఆదేశించారు. భవన నిర్మాణ రంగాలకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా ఇసుకను సజావుగా సరఫరా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని నిర్మాణ రంగ భవన కార్మికుల ఉపాధిని నిరంత రాయంగా కొనసాగించేలా ఇసుకను సరఫరా చేయాలని సూచించారు. గోదావరి నది ప్రాంతాలలో డ్రోన్ సర్వే ఆధారంగా ఇసుక నిల్వలను గుర్తించి పరిశీలన బృందాలు ఎంత స్థాయిలో ఇసుక నిలవలు ఉన్నాయో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు నిశాంతి,గనులు భూగర్భ శాఖ ఏడి ఎల్ వంశీధర్ రెడ్డి, రహదారులు భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ బి.రాము, భూగర్భ జల శాఖ ఏడి ప్రత్యూష, ఆర్టీవో డి శ్రీనివాసరావు, డిపిఓ శాంత లక్ష్మి ఆర్డబ్ల్యూఎస్ పర్యవేక్షక ఇంజనీర్ ఏవీఎస్ రాజన్,జి ఎస్ డబ్ల్యూ ఎస్ కో-ఆర్డినేటర్ సువిజయ్ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మించబడుతుంది

- నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన ఆహారం, వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : స్థానిక మండల పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాల్లో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పండుగ వాతావారంలో ఈ పేరెంట్స్,టీచర్స్ సమావేశాలు జరుగుతున్నందుకు ముఖ్య కారణమైన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దేశ భవిష్యత్తు తరగతి నాలుగు గోడల మధ్యలోనే నిర్మించబడుతుందని, విద్యార్థులు అందరూ చిన్ననాటి నుండే క్రమశిక్షణతో మెలగాలని సౌమ్య విద్యార్థులను కోరారు.ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని ఆమె తెలిపారు.పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన బట్టలు,బ్యాగ్ లతో పాటు ఆరోగ్యకరమైన భోజనం అందిస్తుంది ఈ ప్రభుత్వం.తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి తల్లుల అకౌంట్ లో నేరుగా 15000 రూపాయలు అందిస్తున్నామని ప్రైవేటు పాఠశాలలకి ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందుతుందని పిల్లలందరూ టెక్నాలజీని మన అభివృద్ధికి ఉపయోగించుకోవాలని అన్నారు.తల్లితండ్రులు అందరూ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలని కోరారు. స్టూడెంట్ ,పేరెంట్ ,టీచర్, ప్రభుత్వం అందరం కలిసి సమిష్టిగా కృషి చేస్తేనే మంచి సమాజం నిర్మించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏచూరీ రాము, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్, కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

బుద్దాలపాలెంలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

పెడన,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : బుద్దాలపాలెం జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఏర్పాటుచేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ ఇంచార్జి డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ఆదేశాల మేరకు బుద్దాలపాలెం గ్రామ పిఎసిఎస్ చైర్మన్ కొక్కు లక్ష్మణరావు పాల్గొన్నారు . ఈ మేరకు గతంలో ఆయన ఇచ్చిన వాగ్దానం మేరకు పదవ తరగతి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణులైన వారికి పదివేల రూపాయలు నగదును కొక్కు లక్ష్మణరావు బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రంగీశెట్టి రజిని బుద్దాలపాలెం టిడిపి ఇన్చార్జి కాగిత శ్రీరామ్ కొక్కు రామాంజనేయులు జనసేన నాయకులు వాలిశెట్టి నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు

పాల మహిళ ఉత్పత్తి దారుల బోనస్ పంపిణీ

విస్సన్నపేట,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : తిరువూరు క్లస్టర్ పరిధిలో పరస్పర సహాయక సహకార సంఘము నందు పుట్రేల పాడి రైతులకు2023-2024 మరియు 2024-2025 ఆర్థిక సంవత్సరానికి 2,43,450/- రూపాయల సొసైటీ బోనస్ ను మేనేజర్ హెచ్ దిలీప్ కుమార్ సంఘ అధ్యక్షులు వనజ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ముందు చూపు వలన వీరవల్లి లోని కామదేను ప్రాజెక్టు నిర్మించడం జరిగిందని ఈరోజు వరకు రైతులకి ఎటువంటి హాలిడేస్ లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ప్రస్తుత రైతులు దాణాతో పాటు మన యూనియన్ వారు ఇచ్చే సబ్సిడీపై పశుదాణాన్ని వాడటం ద్వారా పాలు మరియు ఫ్యాట్ పెరుగుతాయిని మన యూనియన్ తరుపున సబ్సిడి పై తక్కువ ధరకే ఏలిక పాముల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు అందిస్తున్నామని ఉచిత సూపర్ నాపైర్ గడ్డి కణుపులు,ఈ గడ్డి లో అత్యధిక ప్రొటీన్లు ఉంటాయని దీని యొక్క ఉపయోగాలును వివరించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, సూపర్వైజర్ ఏం బాబు వేతన కార్యదర్శి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మైలవరం,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : స్థానిక మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నేడు అనగా డిసెంబర్ 6వ తేదీ శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.అనురాధ ప్రకటనలో తెలిపారు.ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ సమావేశా నికి ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

సచివాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి - ఇన్‌చార్జ్ కమిషనర్ సత్యనారాయణ

కాకినాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : వివిధ సేవల కోసం సచివాలయాలను సందర్శించే ప్రజలతో మర్యాదపూర్వకంగా, బాధ్యతతో వ్యవహరించాలని నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం ఆయన మెహర్ నగర్‌లోని 44వ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించిన కమిషనర్, ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు సిబ్బంది శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంను పలకరించిన ఆయన, డివిజన్ పరిధిలో ఆరోగ్య పరిస్థితులు, సీజనల్ వ్యాధుల ప్రబలింపు వంటి అంశాలపై వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే సచివాలయానికి వచ్చే ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కమిషనర్ సత్యనారాయణ ఆదేశించారు.

మైలవరం మండలం చంద్రగూడెం గ్రామంలోని హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన మెగా పిటిఎం 3.0 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చంద్రగూడెం గ్రామ పిఏసీఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు పాల్గొన్నారు.మెగా పిటిఎం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం రోశాలు విద్యార్థులను ఉద్దేశించి మంచి సందేశమిచ్చారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకి గ్రామానికి,స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలి విద్యార్థులకు సూచించారు.

-మైలవరం,డిసెంబర్ 5 (వార్తాప్రభ) :

అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలి

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5, (వార్తా ప్రభ) : జీహెచ్ఎంసీ జంట సర్కిలైన కుత్బుల్లాపూర్ %డ% గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయాలలో నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం 10 కోట్ల రూపాయలు మంజూరు కాగా, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో 3.50 కోట్ల రూపాయలు మంజూరవగా, జంట మున్సిపల్ సర్కిల్లో పరిధిలోని పలు కాలనీలలో చేపట్టవలసిన రోడ్డు నిర్మాణ పనులు, స్మశాన వాటికల అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధిపై ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మంజూరైన నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు, స్మశానవాటికల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి వంటి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా త్వరితగతిన పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో గాజుల రామారం ఉప కమిషనర్ మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ లు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

"కింగ్డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీ" 2026వ సంవత్సరం ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5, (వార్తాప్రభ) : జీడిమెట్ల డివిజన్ 132 కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద "కింగ్డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీ" ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2026వ సంవత్సర క్యాలెండర్ ను బిఆర్%వం% ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. అనంతరం ఈనెల 25వ తారీఖున నిర్వహించనున్న క్రిస్మస్ మహోత్సవానికి ఎమ్మెల్యే ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిషప్ క్రీస్తు రాజు, పాస్టర్ సత్యనారాయణ, పాస్టర్ అమృత్ కుమార్, పాస్టర్ జాన్ వాతాడ, పాస్టర్ ఆంథోని, శకుంతల, వరలక్ష్మి, లక్ష్మి ఎస్తేరు రాణి, సుధీర్, ప్రకాష్ కుమార్, ప్రశాంత్, జాషువా, సువర్ణ, రిషి వర్మ, భాస్కర్, సన్నీ, డేని, నాగరాజు, ఆనంద్, కేసీఎం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘాలు సభ్యత మరిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృశ్చర్యలను తీవ్రంగా ఖండించాలి

● కోమటిరెడ్డి పై ఎన్నికల అధికారులు తగు చర్యలు తీసుకోవాలి ● యాదవ సంఘ నేతల డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్5 :(వార్తా ప్రభ ప్రతినిధి): స్థానిక జాంబాగ్ లోని "యాదవ్ భవన్" చైర్మన్ మరియు గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘ చైర్మన్ చిట్టబోయిన నందకిశోర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి చర్యలను యాదవ నాయకులు తీవ్రంగా ఖండించారు.నల్గొండ జిల్లా లో ఎల్లమ్మ గూడెం గ్రామంలో ఒక యాదవ మహిళ నాగలక్ష్మి యాదవ్ నీ సర్పంచిగా నామినేషన్ వెయ్య వద్దని చెప్పి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అనుచరులైన సందీప్ రెడ్డి ఆమె భర్త యాదగిరి యాదవ్ ను కిడ్నాప్ చేసి,కారులో తిప్పుతూ నానా హింసలు పెడుతూ,బీరు సీసాలో మూత్రం పోసి యాదగిరి యాదవ్ తో దుర్భాషలాడుతూ తాగించడం జరిగింది. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా బాధ్యులపై ఎలాంటి చర్య తీసుకోలేదు.ఈ చర్యను యాదవ సంఘం గ్రేటర్ హైదరాబాద్ తీవ్రంగా ఖండించింది. ఈ విషయములో సభ్య సమాజంలో తలచించుకునే విధంగా వ్యవహరించిన కోమటిరెడ్డి మరియు వారి అనుచరుల చర్యలను తప్పక అన్ని రెడ్డి సంఘాలు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. బాధితులను పరామర్శించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని యాదవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ విషయంపై రెడ్డి సంఘాలు స్పందిచకపోతె, వారు ఈ చర్య ను సమర్థించినవారౌతారని హెచ్చరించనైనది. ఈ సమావేశంలో హాజరైన యాదవ ప్రముఖులు మేకల రాజేందర్ యాదవ్,వుశ్కెల పాండు యాదవ్,సల్లా ఆనంద్ యాదవ్,నేతుల ఉపేందర్ యాదవ్,సల్ల శ్రీ శైలం యాదవ్,చౌదరి, సలంద్రి నిరంజన్ యాదవ్,గెల్లవేయిన అశోక్ యాదవ్,కాయితి మహేష్ యాదవ్,పొన్నబోయిన సురేష్ యాదవ్,పొన్నబోయిన వెంకటేశ్ యాదవ్,సలంద్రి శ్రీనివాస్ యాదవ్, రామకోట్,తుమ్మల సురేష్ యాదవ్,జంగాల అనీల్ యాదవ్,సల్ల సత్యం యాదవ్,ముద్రగణం శ్రవణ్ యాదవ్,గడ్డం రాజు యాదవ్,ముచ్చర్ల శ్రీ శైలం యాదవ్,గజ్జి భాస్కర్ యాదవ్ ,గోద లక్ష్మీ కాంత్ యాదవ్,కలమంద కిశోర్ యాదవ్,పి.మధు యాదవ్,కె.అంజి యాదవ్,నాగరాజు యాదవ్,సాయి కుమార్ యాదవ్తదితర నాయకులు పాల్గొని తమ నిరసన తెలిపారు.

విపత్తుల రక్షణపై మాక్ డ్రిల్!!

● అత్యవసర ప్రతిస్పందనకై సిఐఎస్ఎఫ్ ● ఎమర్జెన్సీ వేళ పౌరుల స్పందన కీలకం ● విన్యాసాలు చేపట్టిన క్విక్ రియాక్షన్ టీం, అగ్నిమాపక సిబ్బంది, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ● వివిధ సంస్థల మధ్య సమన్వయంతో విపత్తు నిర్వహణ ● రామగుండం సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్

పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)విపత్తుల రక్షణపై మాక్ డ్రిల్ నిర్వహించామని రామగుండం సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం సిఐఎస్ఎఫ్ క్యాంప్ ఆవరణలో సిఐఎస్ఎఫ్ క్విక్ రియాక్షన్ టీమ్, స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, బాంబ్ స్క్వాడ్, వైద్య బృందాలు, ఆర్మ్డ్ ఫోర్సెస్, డాగ్ స్క్వాడ్ తదితర సంస్థలతో కలిసి మాక్ డ్రిల్ నిర్వహించామని సీనియర్ కమాండెంట్ అరవింద్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆ అధికారి మాట్లాడుతూ..... అత్యవసర సమయాల్లో పౌరుల స్పందన కీలకం అని చైతన్యవంతులను చేయడానికి తరచూ వివిధ సంస్థల సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహిస్తామని తెలిపారు. సమన్వయం, సంసిద్ధత, ప్రణాళికల పరీక్ష, అవగాహన ఈ మాక్ డ్రిల్ యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. జాతీయ విపత్తు పర్యవేక్షణ దళం, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రదేశాల్లో, ఫ్యాక్టరీల్లో ప్రమాదాలు, జాతీయ విపత్తుల సమయాల్లో అత్యవసరంగా స్పందించి క్షతగాత్రులను వేగంగా చికిత్సలు అందించి మరణాలను నిరోధించడంపై అవగాహన కల్పించారు. మంటల్లో కాలినప్పుడు, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు, భవనాలపై బాధితులు చిక్కుకున్నపుడు, సీపీఆర్ గురించి మాక్‌డ్రిల్ ద్వారా ప్రత్యక్షంగా చేసి చూపించారు.ఈ నేపథ్యంలో క్విక్ రియాక్షన్ టీం, అగ్నిమాపక సిబ్బంది, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ చేపట్టిన విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

ఇందిరమ్మ క్యాంటీన్లు పేద ప్రజలకు ఎంతో ఉపయోగం

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,డిసెంబర్ 5 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ వద్ద ఇందిరమ్మా క్యాంటీన్ ను జోనల్ కమీషనర్ హేమంత్ భోర్కడే తో,డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు.ప్రజలకు స్వయంగా అల్పాహారం వడ్డించి వారితో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసిన కార్పొరేటర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదల అభ్యున్నతికి చేయూతనిస్తూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో హైదరాబాద్ నగరంలో ఉపాధి కోసం ఇతర పనుల నిమిత్తం వచ్చే వారి సౌకర్యార్థం ఉదయం అల్పాహారం మధ్యాహ్నం సమయంలో భోజనం చేయడానికి ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇందిరమ్మా క్యాంటీన్ లను ప్రారంభించుకోవడం పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. బయట హోటల్ లలో 5 రూపాయలకు టీ కూడా రాదని, అలాంటిది ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా ప్రజలకు 5 రూపాయలకే నాణ్యమైన అల్పాహారం,భోజనం అందించడం జరుగుతుందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎంహెచ్ఓ శ్రీకాంత్ రెడ్డి,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష,డిఈ ఆనంద్,ఏఈ భాస్కర్,నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ ప్రెసిడెంట్ డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,కే రాంచందర్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా,శ్రీనివాస్,వార్డ్ మెంబర్ కవిత గోపికృష్ణ,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఆంజనేయులు,కృష్ణయాదవ్, అజీమ్,మొయిస్,దాదు,చిన్న, శ్రీనివాస్ రెడ్డి,రాజు,వినయ్ తదితర జిహెచ్ఎంసీ సంభందిత సిబ్బంది,స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభించడం శుభసూచకం

అఖిల భారత ధర్మ జాగరాన సహ ప్రముఖ ప్రముక్ ఆలే శ్యామ్ కుమార్

శేరిలింగంపల్లి,డిసెంబర్ 5 (వార్తాప్రభ):భారత్ లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు.కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవృద్ధి హెూమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లీనిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి,సంస్థ లోగోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయుఃవృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు భైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ట రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హెూమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్,యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడు ప్రాథమిక దశలోనే ఆయుర్వేదం,హెూమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యంను ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు.రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగైనప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు.వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్,ఎస్ బి ఐ రిటైర్డ్ ఏ జి ఎం బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్,ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు,ప్రజా,సంక్షేమ సంఘాల నాయకులు,స్థానికులు హెూమియో వైద్య ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాజం మనుగడలో పెరుకలు కీలకం!!

● బిసీల చైతన్యంలో తొలి మెట్టు ● పెరుక సంఘాల ఏర్పాటు ప్రజాస్వామ్యపు హక్కు ● అన్ని రంగాల్లో పెరుకలు కీలక పాత్ర పోషించాలి ● ఐఏఎస్, ఐపీఎస్, రాజకీయాలలో పెరుకల సేవలు విశిష్టం ● నూతన రామగుండం కార్పొరేషన్ పురగరి క్షత్రియ పెరిక సంఘంకు శుభాకాంక్షలు ● పెరుక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులు కందుల సంధ్యారాణి

పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)సమాజం మనుగడలో పెరుకలు కీలకం అని పెరుక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులు కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖనిలో పెరుక సభ్యుల సమావేశం ఏర్పాటు చేసి రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోతరాజు అంజయ్య, ఉపాధ్యక్షులుగా మీసా రఘురాం, బొల్లా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మార్తా రాజేశం, కోశాధికారిగా కందుల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా కనకరాజు కొమురయ్యలను ఎన్నుకున్నట్లు ఆ కమిటీ ప్రతినిధులు ప్రకటనలో వివరాలను వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. బీసీల చైతన్యంలో తొలి మెట్టు పెరుకలు అని అన్ని ప్రాంతాలలో పెరుక సంఘాల ఏర్పాటు ప్రజాస్వామ్యపు హక్కు అని అన్ని రంగాల్లో పెరుకలు కీలక పాత్ర పోషించాలి అని అన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్ గడ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలోని పెరుకలు దేశానికి వివిధ హెూదాల్లో సేవలు అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్, రాజకీయాలలో పెరుకల సేవలు విశిష్టం అని సంతోషం వ్యక్తం చేశారు. నూతన కమిటీ పెరుక కులస్తులను సమన్వయం చేసి దేశ సేవలో ప్రధాన భూమిక పోషించే విధంగా భవిష్యత్ కార్యాచరణ ఉండాలి అని సూచించారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

ఏ చిన్న ప్రజా సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తా -ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,డిసెంబర్ 5 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు మరియు సీసీ కెమెరాల ఏర్పాటుకు 10,00,000/- పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో (ఎస్.డి.ఎఫ్ ఫండ్స్ నిధులతో) నిర్మించడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను ఆదర్శ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూఆదర్శ్ నగర్ కాలనీ లో అభివృద్ధి లో భాగంగా కాలనీ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణము కొరకు మరియు సీసీ కెమెరాల ఏర్పాటు కు ఎస్.డి.ఎఫ్ ఫండ్స్ ద్వారా మొత్తము 10,00 ,000/- పది లక్షల రూపాయల ఎమ్మెల్యే (ఎస్.డి.ఎఫ్ ఫండ్స్) నుండి మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపడం జరిగినదని,నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.,చిన్న చిన్న సమావేశాలు,సభలు,ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్ ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు.ఆదర్శ్ నగర్ కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి డివిజన్ మరియు నియోజకవర్గ అభివృద్ధికి శాయ పెక్తుల కృషి చేస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.సీసీ కెమెరాల ను త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,కాలనీ లలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయి అని,కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయం అని,సీసీ కెమెరా ల ఏర్పాటు కు చొరవ తీసుకోవడం చాల గొప్ప విషయం అని,శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని,సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారం తో అవగాహన కలిపిస్తున్నారని,ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని,సీసీ కెమెరాల వలన కేస్ ల పరిష్కారం సులువు అవుతుంది అని,నేర శోధన ,నేర నివారణ కు ఎంతో తోడ్పడతాయి అని,కావున అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు,సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు కృషి గా ఎమ్మెల్యే ఫండ్ (సీడీపీ) ద్వారా 1 కోటి రూపాయలు కేటాయించడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.మహిళల,ప్రజల రక్షణకు,దొంగతనాలు అరికట్టడానికి సి.సి.కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ,24 గంటల పాటు నిరంతరం పనిచేసే నిఘా నేత్రలను ప్రతి కాలనీ,బస్తీలో ఏర్పాటు చేసుకోవాలి అని ప్రతి కాలనీలో,బస్తీలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంవలన దొంగతనాలు,నేరాలు జరిగినపుడు పోలీసులకు నేరస్తులను గుర్తించడంలో మరియు కీలక సమయం లో సాక్ష్యంగా ఎంతగానో ఉపయోగపడుతాయి అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ సందర్భంగా ఆదర్శ్ నగర్ కాలనీ సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరియు సీసీ కెమెరాల ఏర్పాటు కు 10 లక్షల రూపాయలు నిధుల మంజూరి కి సహకరించిన పిఏసి చైర్మన్ గాంధీ కి కాలనీ వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని,అదేవిధంగా పిఏసి చైర్మన్ గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్,జి.వి రావు, తంబీ,శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు శంభిపూర్ క్రిష్ణ

కొంపల్లి, డిసెంబర్ 5, (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బర్మ ప్రవీణ్, దుండిగల్ మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు గంగయోల వెంకటేష్, బోగారం వెంకటేష్, గరిసె సతీష్, మంత్రి రఘునాథ్, గంగయోల రాకేష్, చింతల రాజు యాదవ్, పోశెట్టి భిక్షపతి, యాదగిరి యాదవ్, సాయినాథ్, మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

పాతికేళ్ళుగా పుతిన్ పాలనలో రష్యా...

పాలకులు మారిపోతుంటారు...ఒక్కొక్కరి పాలన ఒకలా ఉంటుంది. కానీ కొందరు నేతల్ని మాత్రం ప్రజలు ఎప్పుడూ తమ పాలకులుగానే ఉండిపోవాలని కోరుకుంటారు. రష్యా అధ్యక్షుడిగా పుతిన్ ఏకంగా పాతికేళ్ళుగా ఏకధాటిగా పాలిస్తున్నారు. విశేషమేంటంటే...గత పదిహేనేళ్ళుగా నరేంద్ర మోదీ భారత్ ప్రధానిగా సేవలందిస్తున్నారు....అతణ్ని స్నేహపూర్వకంగా కలవడానికి వచ్చిన పుతిన్ అంతకు మించి పాతికేళ్ళుగా రష్యా అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. పుతిన్ భారత్ పర్యటన సందర్భంగా వారి పాతికేళ్ళ పాలన విషయం సోషల్ మీడియాతోపాటు ప్రధాన వార్తా స్రవంతిలో తెగ వైరల్ అవుతోంది. ఇదే సందర్భంలో మోదీ వరసగా హ్యాట్రిక్ సాధించి మూడోసారి దేశ ప్రధాని అయిన విషయం వార్తలకెక్కుతోంది. 1999లో అప్పటి రష్యా అధ్యక్షుడు బోరిస్ ఎల్ట్సిన్ పదవికి రాజీనామా చేశారు. బోరిస్ రాజీనామా వార్త రష్యాలో సంచలనం అయ్యింది. బోరిస్ ఎల్లప్పుడు తను పదవీ కాలం పూర్తయ్యేదాకా ఉంటానని అనేవారు. కానీ కారణాంతరాల వల్ల రాజీనామా చేశారు. ఆ సమయంలో రష్యన్ రాజ్యాంగం ప్రకారం ప్రధాన మంత్రిగా ఉన్న పుతిన్ తాత్కాలిక అధ్యక్షులు అయ్యారు. సరిగ్గా మూడునెలలు తర్వాత పుతిన్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. పుతిన్ అధ్యక్షుడిగా అడుగుమోపిన వేళావిశేషం ఏంటో గానీ ఏకంగా పాతికేళ్ళపాటు అధ్యక్షుడిగా పగ్గాలు పట్టి రష్యాను నడిపిస్తున్నారు. క్రెమ్లిన్ నుంచి బోరిస్ బయలు దేరుతూ పుతిన్ తో రష్యాను జాగ్రత్తగా చూసుకోండి అని సూచించారు. ఆ మాటను పాటిస్తూనే పుతిన్ రష్యాను భద్రంగానే కాకుండా పటిష్టంగా చూసుకుంటున్నారు. గత పాతికేళ్లుగా పుతిన్ రష్యా ప్రధానిగా, అధ్యక్షుడిగా కొనసాగుతుంటే అగ్రరాజ్యం అమెరికాలో వరసగా అయిదుగురు అధ్యక్షులు మారారు. భారత్ లో ముగ్గురు ప్రధానులు మారారు. రష్యాలో జనాభాలో చాలా మంది అధ్యక్షుడిగా పుతిన్ పేరు తప్ప మరో పేరు తెలియనివారున్నారు. 1952 అక్టోబర్ 7న రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన ఏడు సంవత్సరాల అనంతరం లెనిన్ గ్రాడ్ లో పుతిన్ జన్మించారు. పుతిన్ తన ఇద్దరు సోదరులను కలుసుకోనే లేదు. ఒకరు విక్టర్ ...లెనిన్ గ్రాడ్ ముట్టడి సమయంలో ఆకలితో మరణించగా, మరొకరు యుద్దానికి ముందే బాల్యంలోనే మరణించారు. పుతిన్ చిన్ననాటి నుంచి చాలా కఠినమైన వాతావరణంలో పెరిగారు. చిన్ననాటి స్నేహితులు పుతిన్ సన్నగా బలహీనంగా ఉండేవారని అంటారు. తనను ఎవరైనా వేధిస్తే పుతిన్ అస్సలు ఊరుకునే వారు కాదు. 1975లో రష్యా గూఢచార సంస్థ కేజీబీలో చేరారు. 1985లో తూర్పు జర్మనీలో గూఢచారిగా పనిచేశారు. 1991 లో రాజకీయాల్లోకి వచ్చిన పుతిన్ సెయింట్ పీటర్స్ బర్గ్ డిప్యూటీ మేయర్ గా బాధ్యతలు చేపట్టారు. 1998లో పుతిన్ ను రష్యా సెక్యూరిటీ సర్వీస్ అధిపతిగా బోరిస్ నియమించారు. ఆ తర్వాతి సంవత్సరం ప్రధాన మంత్రిని తొలగించి...పుతిన్ ను ఆస్థానానికి ఎంపిక చేశారు బోరిస్. వరసగా రెండు సార్లు అధ్యక్షుడిగా ఎన్నికైన పుతిన్ రష్యా రాజ్యాంగం ప్రకారం మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం లేనందున ప్రధాని అయ్యారు. ఆ సమయంలోనే అధ్యక్ష పదవి ఆరేళ్ళకు పెంచుతూ రాజ్యాంగాన్ని సవరించారు. 2024 లో అయిదోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన పుతిన్ 2030 దాకా పదవిలో కొనసాగుతారు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ పరిశీలనకు వచ్చిన డిసి ఆజాద్

పెనుగంచిప్రోలు, డిశంబర్ 5(వార్త ప్రభ) : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం పై తీసుకున్న పెను మార్పులకు హిందూ ధార్మిక సంస్థలు భక్తులు, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి భక్తులు మాలదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందిస్తున్నారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ రీజినల్ కమిషనర్ ఆజాద్ గురువారం సాయంత్రం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి మొట్టమొదట అమ్మవారిఆలయం చుట్టూ పరిశీలన జరిపి ఆలయంలో కొన్ని తీసుకోవాల్సిన మార్పులు చర్యలపై సిబ్బందికి తెలియజేశారు. వారి విచ్చేసిన విషయము ,విచారణ,వారు పరిశీలన చేసినటువంటి పూర్తి అంశాలు అధికారులపై జరిగినటువంటి చర్చలు ఎలాంటివి కూడా పత్రికలకు తెలియజేయకపోవడంలో పలు ఆరోపణలు ఉన్నవి. దీనిపై వెంటనే ఆజాద్ వారు వచ్చి ఏమేమి చర్యలు తీసుకున్నారన్నారు. సూచనలు ఏమి చేశారనీ పూర్తి సమాచారాన్ని పత్రికలకు తెలియజేయాలని పలువురు పాత్రికేయులు కోరుతున్నారు.

కన్నోళ్లు దేవుళ్ళు

కన్నవారిని మహిలో
దూషించకూడదోయ్!
నిరంతరం మదిలో
భక్తిగా కొలవాలోయ్!
కన్పించే దేవుళ్ళు
జగతిలో కన్నోళ్లు
వారిని కష్టపెడితే
కృతజ్ఞత లేనోళ్ళు
నిలుపుకో గుండెల్లో
తల్లిదండ్రులను సదా
లేకపోతే గనుక
ఈ జన్మంతా వృథా
కన్నవారి ఘనతలు
స్వచ్ఛమైన ప్రేమలు
గుర్తిస్తే మంచిది
త్యాగభరిత సేవలు

-గద్వాల సోమన్న,
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

టౌన్ వెండింగ్ కమిటీ సమీక్ష సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ ఛాంబర్ లో టౌన్ వెండింగ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నగర పరిధిలో గల వీధి విక్రయదారులకు రెడ్, గ్రీన్, అంబర్, జోన్లనివేదికను సమీక్షించారు. వీధివిక్రయదారులు, పట్టణ ప్రణాళిక, ప్రజాప్రతినిధులు, జోనల్ కమిషనర్ల సమన్వయంతో సమర్పించిన జోన్ల నివేదికను పోలీస్ వారు ట్రాఫిక్ కోణంలో కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకొని, ఇప్పుడు కేటాయించిన రెడ్, గ్రీన్ అంబర్ జోన్లలో ఏమన్నా మార్పులు ఉన్నచో తెలుపాలని, టౌన్ వెండింగ్ కమిటీ లో ఉన్న సభ్యులందరి సమన్వయంతో, సంతృప్తికరమైన జోన్ల నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వీధివిక్రయదారులు కచ్చితంగా గుర్తింపు కార్డును కలిగి ఉండాలని, వీధి వ్యాపారం చేసుకోవాలనుకునే ప్రతి ఒక్కరూ విజయవాడ నగరపాలక సంస్థ వారి అకౌంట్ కు 200 రూపాయలు చెల్లించి గుర్తింపు కార్డును తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపి ట్రాఫిక్ షేక్ షిరిన్ బేగం, ఏసిపి ట్రాఫిక్ రామచంద్ర, ట్రాఫిక్ పోలీస్ ఆఫీసర్ వై.ఎస్. రమేష్, వివిఎంసి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, టౌన్ వెండింగ్ కమిటీ కన్వీనర్ మరియు ప్రాజెక్టు ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కే. ప్రియాంక, బ్రాంచ్ మేనేజర్ ఎమ్ సుధాకర్, కమిటి సభ్యులు అయిన వీధి వ్యాపారస్తులుఎల్ వి మూర్తిరావు చిప్పడ, నాగ వెంకట బాలకృష్ణ, షేక్ సబీర్, బొమ్మిసేట్టి జగన్మోహన్ రావు, కంకిపాటి రత్నకుమారి, పిల్లి నాగమల్లేశ్వరి, కద్గరాజు మీనషి, తదితర్లు పాల్గొన్నారు.

పాట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ విద్యార్థుల సామజిక సేవా కార్యక్రమాలు

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆఫ్ ఇంజినీరింగ్ అండ్‌టెక్నాలజీ లోని (ఆటోనోమాస్) ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నవంబర్28 నుండి డిసెంబర్ 5, 2025 వరకు తాడేపల్లిలో ఎనిమిది రోజులపాటు ప్రత్యేక శిబిరంసమర్థవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ,ఆరోగ్య అవగాహన మరియు సామాజిక బాధ్యతలపై అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంవిశేషం.శిబిరం మొదటి రోజు చెట్ల నాటడం కార్యక్రమంతో ప్రారంభమైంది. రెండోరోజు గ్రామ శుభ్రత కోసం స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. మూడో రోజు అవసరమైనకుటుంబాలకు ఆహారం పంపిణీ చేస్తూ ఫుడ్ డొనేషన్ క్యాంప్ చేపట్టారు. నాల్గవ రోజు లైఫ్‌స్కిల్స్ మరియు మై భారత్ పోర్టల్ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐదవ రోజు గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆరవరోజు వ్యవసాయ పరిస్థితులు మరియు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించి వివరాలనుసేకరించారు. ఏడవ రోజు సౌర శక్తి ప్రయోజనాలు, ప్రభుత్వ సబ్సిడీలపై అవగాహన కార్యక్రమంనిర్వహించి ప్రజలకు పునరుత్పాదక శక్తి ప్రాముఖ్యతను వివరించారు. ఎనిమిదవ రోజు మల్లీప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించి పచ్చదనం పెంపొందించారు.కార్యక్రమం ముగింపు వేడుకలో ప్రభుత్వ పాఠశాలలు మరియు ఆసుపత్రులకుఅనుమతి, సహకారం అందించినందుకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ అధికారి డాక్టర్. సుధాకర్ కి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలేజీకార్యదర్శి మరియు ప్రతినిధి డాక్టర్ సి.ఏ. చిత్త అమర్ సుధీర్ , కోశాధికారి కె.రాఘవయ్య , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సరవణ కుమార్ ప్రోత్సాహం అందించారు. ఎమ్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. శ్రీకాంత్ రెడ్డి మరియు అధ్యాపక బృందం కార్యక్రమాన్నివిజయవంతం చేశారు.ఈ శిబిరం ద్వారా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లలో సేవాభావం, నాయకత్వ నైపుణ్యాలు మరియు సమాజ సేవ పట్ల బాధ్యతాభావం పెంపొందించబడిందని నిర్వాహకులు తెలిపారు.

భవానీపురం జోజినగర్ లో కూల్చిన 42 ఫ్లాట్ల కుటుంబాలను పరామర్శించిన వైసిపి నేతలు

● కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ● మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు కామెంట్స్

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాక్షస కాండలా జోజినగర్ లో ఇళ్లను కూల్చేశారు.ఇంటిలో మనుషులున్నా బలవంతంగా వాళ్ళని పోలీసులు, బ్లేడ్ బ్యాచ్, రౌడీలు బయటకు లాగేసి భయభ్రాంతులకు గురి చేశారు. డిసెంబర్ 31 వరకు సుప్రీంకోర్టు గడువు ఉందిఅయినా అధికారం మధంతో రెచ్చిపోయారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.టిడిపి ఆఫీసులో చిన్న పాటి దొంగ ఫిర్యాదు వస్తేనే అరెస్టు లు చేస్తున్నవారు మరి ఇంత దారుణంగా ఇళ్లను కుల్చేస్తుంటే ఏం చేస్తున్నారు.సుప్రీంకోర్టు లో సమయం ఉన్నా వదల్లేదు .చంద్రబాబు ప్రతి నెలా పెన్షన్ ఇస్తారు ఇక్కడ కు వచ్చి ఇవ్వండిఈ పాలన ఎలా ఉందో తెలుస్తోందని వెల్లంపల్లి అన్నారు.ప్రజాప్రతినిధుల అండతోనే రెచ్చిపోయారున్యాయవ్యవస్థపై నమ్మకం లేదా...మహిళలు ఫిర్యాదు చేస్తే ఎందుకు తీసుకోవడం లేదు పైగా తమకు న్యాయం చేయమని అడిగితే వీల్ల పైనే కేసులు పెడతారాదుర్మార్గపు పరిపాలన జరుగుతుందని ధ్వజమెత్తారు.ఎంపి, ఎమ్మెల్యే లు ఏమైపోయారు .ఇల్లు కూల్చడం తప్ప కట్టే చరిత్ర కూటమికి లేదు ఎంపి కేశినేని చిన్ని ప్రమేయం లేకపోతే ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.మాజీ సిఎం జగన్ అండగా ఉంటారు.. వైసిపి తరపున బాధితులకు అండగా ఉంటామన్నారు.

ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ కామెంట్స్ఎంపి, ఎమ్మెల్యే సహకారంతో 200 మంది పోలీసులు రౌడీల్లా వచ్చి ఇళ్లంలోంచి బయటకు లాక్కొచ్చి కూల్చేశారు. గతంలో కూల్చివేస్తుంటే వైసిపి తరపున నిలబడి అడ్డుకున్నామని గుర్తు చేశారు. నారా లోకేష్, జనసేన కార్యాలయాలకు వెళ్లి చెప్పుకున్నా పట్టించుకోలేదు.ఇళ్ల కూల్చి వేత వెనుక నారా లోకేష్ ఉన్నారని ఆరోపించారు.ఎంపి చిన్ని తన మనషులను పంపి స్థలం ఖాజేయాలని చూస్తున్నారు .ఎంపి చిన్ని ఎందుకు ఈ ప్రాంతానికి రావడం లేదు .నారా లోకేష్ డబ్బులిచ్చే వారికే పనులు చేసి అందలం ఎక్కిస్తారని ఎద్దేవా చేశారు. ఇలా వైసిపి హయాంలో ఎక్కడా జరగలేదు. పోలీసులు వ్యవహరించిన తీరు తలదించుకొనే విధంగా ఉంది. వచ్చే వారం జగన్ ను కల్పిస్తాం న్యాయపరంగా వెళ్లాలా లేక రాజకీయంగా ఎదుర్కోవాలా అనే దానిపై చర్చిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు.

మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కామెంట్స్ఈ ప్రభుత్వం రాక్షస ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కు సంబంధించింది. చట్టంలోని లొసుగులను ప్రభుత్వం ఎందుకు తొలగించడం లేదు. కొంపల్ని కూల్చే ప్రభుత్వం అధికారంలో ఉంది .కబ్జా కోరులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం ఉంది.బుల్డోజర్లతో కొంపలు కూల్చడమేంటి..అసలు ప్రభుత్వం ఉందా పేద ప్రజల పట్ల ప్రభుత్వం కర్కసంగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు.రాజకీయం చేయడం కాదు మానవీయ కోణంలో ప్రభుత్వం ముందుకు రావాలికలెక్టర్ ఏం చేస్తున్నారు అర్జీలు తీసుకుంటే పరిష్కరించరా పేదల తరపున ఉంటారా కబ్జా కోరుల తరపున ఉంటారా అంటూ ప్రశ్నించారు. స్థానిక జోజినగర్ లోని 42 ఫ్లాట్ లలోని కూల్చిన ఇళ్లను శుక్రవారం నాడు వైసిపి నేతలు పరిసలించి బాధితులను కలిసి పరామర్సించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పరిశీలించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ రాక్షస కాండలా జోజినగర్ లో ఇళ్లను కూల్చేసారని, ఇంటిలో మనుషులున్నా బలవంతంగా వాళ్ళని పోలీసులు, బ్లేడ్ బ్యాచ్, రౌడీలు బయటకు లాగేసి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. డిసెంబర్ 31 వరకు సుప్రీంకోర్టు గడువు ఉందని, అయినా అధికారం మధంతో రెచ్చిపోయారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. టిడిపి ఆఫీసులో చిన్న పాటి దొంగ ఫిర్యాదు వస్తేనే అరెస్టు లు చేస్తున్నారని మరి ఇంత దారుణంగా ఇళ్లను కుల్చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు లో సమయం ఉన్నా వదల్లేదన్నారు. చంద్రబాబు ప్రతి నెలా పెన్షన్ ఇస్తారని ఇక్కడ కు వచ్చి ఇవ్వండి ఈ పాలన ఎలా ఉందో తెలుస్తోందని ప్రజాప్రతినిధుల అండతోనే రెచ్చిపోయారన్నారు. మహిళలు ఫిర్యాదు చేస్తే ఎందుకు తీసుకోవడం లేదని పోలీసులను ప్రశ్నించారు. పైగా తమకు న్యాయం చేయమని అడిగితే వీల్ల పైనే కేసులు పెడతున్నారన్నారు. దుర్మార్గపు పరిపాలన జరుగుతుందన్నారు. ఎంపి, ఎమ్మెల్యే లు ఏమైపోయారని ప్రశ్నించారు. ఇల్లు కూల్చడం తప్ప కట్టే చరిత్ర కూటమికి లేదన్నారు. ఎంపి కేశినేని చిన్ని ప్రమేయం లేకపోతే ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బాధితులందరికీ మాజీ సిఎం జగన్ అండగా ఉంటారని.. వైసిపి తరపున బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాట్లాడుతూ ఎంపి, ఎమ్మెల్యే సహకారంతో 200 మంది పోలీసులు రౌడీల్లా వచ్చి ఇళ్లంలోంచి బయటకు లాక్కొచ్చి కూల్చేసారన్నారు. గతంలో కూల్చివేస్తుంటే వైసిపి తరపున నిలబడి అడ్డుకోవడం జరిగిందన్నారు. నారా లోకేష్, జనసేన కార్యాలయాలకు వెళ్లి చెప్పుకున్నా పట్టించుకోలేదన్నారు. ఇళ్ల కూల్చి వేత వెనుక నారా లోకేష్ ఉన్నారని ఆరోపించారు. ఎంపి చిన్ని తన మనషులను పంపి స్థలం ఖాజేయాలని చూస్తున్నారన్నారు. ఎంపి చిన్ని ఎందుకు ఈ ప్రాంతానికి రావడం లేదని ప్రశ్నించారు. నారా లోకేష్ డబ్బులిచ్చే వారికే పనులు చేసి అందలం ఎక్కిస్తారని ఆరోపించారు. ఇలా వైసిపి హయాంలో ఎక్కడా జరగలేదన్నారు. పోలీసులు వ్యవహరించిన తీరు తలదించుకొనే విధంగా ఉందన్నారు. బాధితులందరిని వచ్చే వారం జగన్ ను కల్పిస్తాం న్యాయపరంగా వెళ్లాలా లేక రాజకీయంగా ఎదుర్కోవాలా అనే దానిపై చర్చిస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రాక్షస ప్రభుత్వమన్ని. ఈ సమస్య అర్బన్ ల్యాండ్ సీలింగ్ కు సంబంధించిందన్నారు. చట్టంలోని లొసుగులను ప్రభుత్వం ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. కొంపల్ని కూల్చే ప్రభుత్వం అధికారంలో ఉందాని ఎద్దేవా చేసారు. కబ్జా కోరులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం ఉందని ఆరోపించారు. బుల్డోజర్లతో కొంపలు కూల్చడమేంటని ..అసలు ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వం కర్కసంగా వ్యవహరిస్తోందన్నారు. రాజకీయం చేయడం కాదని మానవీయ కోణంలో ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. కలెక్టర్ ఏం చేస్తున్నారని అర్జీలు తీసుకుంటే పరిష్కరించరా అని ప్రశ్నించారు. పేదల తరపున ఉంటారా కబ్జా కోరుల తరపున ఉంటారా అని ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నించారు.

శాఖాధిపతులతో కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సమీక్ష సమావేశం

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)డిసెంబర్ 10, 2025 న జరిగే కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో శుక్రవారం ఉదయం శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఎజెండా, అడిషనల్ ఎజెండా ఉన్న ప్రతిపాదనలను శాఖధిపతులతో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలను అధికారులు అందరూ సహకరించాలని, ప్రజల కోసం విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో సెక్రటరీ ఇంచార్జి కె. ప్రభుదాస్, చీఫ్ ఇంజనీర్ ఐ/సీ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ శ్రీధర్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ ఐ/సీ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సామ్రాజ్యం, చంద్రశేఖర్, ప్రభాకర్, శ్రీనివాస్, సురేఖ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, అసిస్టెంట్ కమిషనర్ డీ ఎస్ ఎస్ శ్రీనివాస్, బయాలజిస్ట్ కామేశ్వరరావు , వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

లోక కళ్యాణార్థం శ్రీ శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి బియ్యంతో అభిషేకం

పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల శ్రీనివాస్

విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 5: (వార్తా ప్రభ ప్రతినిధి)లోక కళ్యాణార్థం శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరీ దేవికి వేలాది కిలోల బియ్యంతో అభిషేకం చేయడం ఎంతో శుభ సూచికమని ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ అన్నారు. శుక్రవారం ద్వారావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కళ్యాణ మండపంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరీ దేవికి 13,116 కిలోల బియ్యంతో భక్తులతో విశిష్ట అభిషేకం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకుల శ్రీనివాస్ కుమార్ ను నిర్వాహకులు అమ్మవారి చిత్రపటం,శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి అమ్మవారు భక్తులను చల్లగా చూడాలని కోరడం జరిగిందన్నారు. సత్ప్రవర్తనతో మెలిగే వారికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు లభిస్తాయని ఆయన అన్నారు. ద్వారావతి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆకుల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు చందు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్

విజయవాడ పశ్చిమ డిసెంబ ర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయ వాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమా దాలను నిరోధిం చడానికి శుక్రవారం ఉదయం సెయింట్ ఆన్స్ హాస్పిటల్, గుణధాల లో ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి ఫైర్ సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మొబైల్ వినియోగంతో విద్యార్థుల్లో దృష్టిలోపం సమస్యలు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి): మొబైల్ ఫోన్ వినియోగం, పోషకాహార లోపంతో విద్యార్థులు దృష్టి లోపానికి గురవుతున్నారని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వి.వి.పి.ఎస్.ఆంజనేయులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సంగమం వారి ఆధ్వర్యంలో గత నెలలో కొండపల్లి క్రాంతి హై స్కూల్ కు చెందిన 350 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. వారిలో 82 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి వై.ఎస్.రావు సహకారంతో శుక్రవారం ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్ళజోళ్ళు తీసుకున్న విద్యార్థులు దృష్టిలోపం పెరగకుండా చూసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి లక్ష్మి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, గాంధీ, చక్రధర్, పాఠశాల కరస్పాండెంట్ మురళీమోహన్, ప్రిన్సిపాల్ అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

బెత్తం దెబ్బలు తీపి గుర్తులుగా మిగిలిపోవాలి

● దెబ్బలు తిన్న చేతులే... నేడు జాతీయస్థాయిలో సంతకాలు చేస్తున్నాయి ● ఆనాటి విద్యార్థుల గురుభక్తిని నేటి విద్యార్థులతో పంచుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ● ఉపాధ్యాయులది, విద్యార్థులది గొప్ప అవినావభావ అనుబంధం : మంత్రి ఆనం

చేజర్ల, డిసెంబర్5 (వార్తాప్రభ) ఆనాటి గురువుల బెత్తం దెబ్బలు తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోయాయని దెబ్బలు తిన్న అరచేతులే నేడు ఉన్నత స్థానాల్లో సంతకాలు చేస్తున్నాయని ఆనాటి సంగతులను గురువుల గొప్పతనాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేటి తరం విద్యార్థులకు వివరించే ప్రయత్నం చేశారు. ఇందుకు చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా నిలిచింది.పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సోషల్ మీడియాలో ఒక వచ్చిన వీడియోను విద్యార్థులకు విద్యార్థులకు చూపించారు.ఆ వీడియోలో ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ ఐఎఫ్ఎస్ వంటి అత్యున్నత రంగాల్లో మంచి గుర్తింపు పొందిన వారందరూ తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయురాలి వద్దకు వచ్చి ఆమెతో వారి అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం తాము ఆనాడు తిన్న బెత్తం దెబ్బలను అరచేతులను చూపించి మళ్లీ కొట్టమని అడగడం వంటి మధురమైన దృశ్యాలను విద్యార్థులకు మంత్రి చూపించి బెత్తం దెబ్బల మాధుర్యాన్ని గురువులకు విద్యార్థులకు ఉన్న అవినావభావ అనుబంధాన్ని నేటితరం విద్యార్థులకు

వివరించారు నేటితరం విద్యార్థులందరూ గురువులను తల్లిదండ్రులను గౌరవిస్తూ సత్ప్రవర్తనతో ముందుకు సాగితే విజయాలను అందిపుచ్చు కోవచ్చని మంచి పౌరులుగా రాణించి సమాజానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి ఆనం విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియా వీడియోను మంత్రి ఆనం విద్యార్థులకు వివరించిన తీరు ప్రతి ఒకరిని ఆలోచింపజేసింది విద్యార్థుల్లో స్ఫూర్తి నింపింది.

మచిలీపట్నం ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా

మచిలీపట్నం డిసెంబర్5 :(వార్తా ప్రభ ప్రతినిధి) నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలే లక్ష్యంగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్టు కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు.మచిలీపట్నంలోని వై జి ఆర్ డి ఎం ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా ఎస్టీ విద్యాసాగర్ నాయుడు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు కళాశాల ప్రెసిడెంట్ పివి రావు. ప్రిన్సిపాల్ టి రవికుమార్ జాబ్ మేళా కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయభాస్కర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ చదువుతోపాటు ఉపాధి అవకాశాలు పొందే విధంగా విద్యార్థులు తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు. ఎంసెట్ కు లక్షలాది మంది విద్యార్థులు హాజరవుతుండగా వారిలో ఉద్యోగ అవకాశాలు పొందుతున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుందన్నారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూఇంజనీరింగ్ విద్యార్థులు లేదా ఇతర గ్రాడ్యుయేట్స్ ఉద్యోగ అవకాశాలు తగిన సమయంలో పొందలేకపోతున్నారన్నారు. అందుకు వివిధ కారణాలు ఉన్నాయన్నారు. వాటిని అధిగమించేందుకు ఇలాంటి జాబ్ మేళాలు ఇందుకోసం ఇచ్చే తర్ఫీదులు దోహదపడతాయన్నారు. ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకు హాజరైనప్పుడు ఎదురయ్యే ప్రశ్నలకు దీటైనా సమాధానం చెప్పడం కోసం ఇలాంటి జాబ్ మేళాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు.

విద్యార్థుల నడవడికను తల్లిదండ్రులు పర్యవేక్షించాలి

బిజెపి మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 05(వార్తా ప్రభ ప్రతినిధి): మండల పరిధిలోని కేతనకొండ ఎంపీ యూపీ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ లో ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల నడవడికను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. చదువుతోపాటు వారికి ఆటలు, ఇతర సాంస్కృతిక, మనోవికాస కార్యక్రమాలపై ఆసక్తి కల్పించేలా ప్రోత్సాహం కల్పించాలన్నారు. నేడు చదువులో ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. శ్రద్ధగా చదివి తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులతో అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయక విజయగాథలు రూపొందించాలి -జిల్లా కలెక్టర్

మచిలీపట్నం డిసెంబర్5 :(వార్తా ప్రభ ప్రతినిధి) వివిధ ప్రభుత్వ రాయితీలు వినియో గించుకుని విజయవ ంతమైన వారి స్పూ ర్తిదాయక విజయగాథలు తయారు చేసి ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై జిల్లాలోని స్ఫూర్తిదాయక విజయగాథల తయారీపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ రాయితీలు, బ్యాంకు రుణాలను పొంది విజయవంతమైన వ్యక్తులు లేదా ప్రాజెక్టుల కథలు, వ్యవసాయం (పాడి పరిశ్రమ, ప్రకృతి సేద్యం), ప్రభుత్వ సేవలు వంటి విజయం సాధించిన గాథలను తయారు చేసి కృష్ణాస్ఫూర్తి పేరుతో ప్రతిరోజు వాటిని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని సూచిస్తూ, అవి ఇతరులకు స్ఫూర్తినిస్తాయని ఆ దిశగా కృషి చేయాలన్నారు. వారు ఆయా రంగంలో విజయవంతం అవ్వడానికి సహకరించిన అంశాలను వివరిస్తూ, ఇతరులు కూడా అదే స్ఫూర్తితో ఎదగవచ్చని, అందుకు ప్రభుత్వ పరంగా అందించే సహకారాన్ని, వనరులను తెలియపరుస్తూ ఆసక్తి గలవారు సంప్రదించవలసిన సంప్రదింపు వివరాలను ఆ కథలో పొందుపరచాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు, డ్వాక్రా మహిళల వ్యాపారాలు, పాడి పరిశ్రమ, వ్యక్తిగత వ్యాపారాలు తదితర రంగాలలో విజయగాథలను గుర్తించాలని సూచించారు. దీనికి గృహ నిర్మాణ సంస్థ పిడి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, పశుసంవర్ధక, మత్స్య, ఉద్యాన శాఖల అధికారులు చిన్న నరసింహులు, అయ్యా నాగరాజా, జె జ్యోతి, డ్వామా, డిఆర్డిఏ పీడీలు ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, హరిహరనాథ్, ఏపీ ప్రకృతి వ్యవసాయ డిపిఎం పార్థసారథి, ఎల్డిఎం రవీంద్రారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

"విద్యా ప్రమాణాలే లక్ష్యం. ప్రభుత్వ పాఠశాలలను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతున్నాం

● రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు"

కలిదిండి డిసెంబర్ 5 (వార్తా ప్రభ)కలిదిండి మండలం, మట్టగుంట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, ఉత్తమ ఫలితాలను సాధించడం మెగా పేరెంట్స్ ,టీచర్స్ మీటింగ్ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు అన్నారు.మట్టగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్‌లో కూటమి నాయకులతో కలిసి పాల్గొని ఆయన మాట్లాడారు.విద్యాశాఖ మంత్రి లోకేష్ విజన్ ప్రశంసనీయమని వ్యాఖ్య ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థను దేశానికి రోల్ మోడల్‌గా మార్చేందుకు అనేక ప్రగతిశీల కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తున్నారని తెలిపారు.ఉపాధ్యాయుల కొరత లేని ప్రభుత్వ పాఠశాలలుకూటమి ప్రభుత్వం స్థాపన తర్వాత మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం,ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం విశేషమని పేర్కొన్నారు.దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు.పౌష్టికాహారంతో కూడిన సమతుల్య భోజనంఓక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ఉన్నతమైన సన్న బియ్యం, పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తూ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని చెప్పారు.విద్యార్థులకు పిలుపు సర్కారు అందిస్తున్న సంక్షేమాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, నాయకులు తిరుమాని గోపాలకృష్ణ, బొమ్మిడి మార్రాజు, తిరుమాని పాండురంగారావు, ఒడుగు గణపతి, కొకా తాతయ్య, కోపనాతి వెంకటేశ్వరరావు, మోకా నరసింహ స్వామి, తిరుమలశెట్టి ఈశ్వర పరశురాముడు, వాతాడి రాంబాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్ర వికాసమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలి ● మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
● కొండపల్లిలో మెగా పేరెంట్స్ మీట్ లో విద్యార్థినులతో కలసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):విద్యార్థిని, విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాలికోన్నత పాఠశాలలలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. పిల్లల ప్రగతి నివేదికలపై ముఖాముఖీగా చర్చించారు. విద్యార్థినుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. పరీక్షలలో సాధించిన మార్కులు, పురోగతిని పరిశీలించారు. విద్యాభివృద్ధి, శారీరక ఆరోగ్యం, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ సమతుల్యత, మేధో సామర్థ్యాల నమోదు పరిశీలించారు. ఎగ్జిబిషన్లు, తరగతి గదులను సందర్శించారు. అనంతరం విద్యార్థినులతో కల్సి మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించారు.విద్యావ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న మంత్రి లోకేష్ అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువుదీరాక సర్కారు పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటు మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. విద్యార్థులలో లోపాలను సరిదిద్ది అత్యుత్తమ ఫలితాలు సాధించేలా తీర్చి దిద్దడానికి ఈ సమావేశాలు ఉపకరిస్తాయన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సంబంధాలు మెరుగవుతాయన్నారు. విద్యా విషయాలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ పెరిగి విద్యార్థి వికాసానికి దోహదపడుతుందన్నారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గ విద్యావ్యవస్థను మరింత ఉన్నతంగా తీర్చిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి మించి సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు.

విద్యార్థినులకు వరాల జల్లు, హైస్కూలు అభివృద్ధికి చర్యలుఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాఠశాలలోని విద్యార్థినులకు వరాల జల్లు కురిపించారు. ఆట వస్తువులు, క్రీడా సామాగ్రి కొనుగోలులు తన స్వంత నిధుల నుంచి రూ.2లక్షలకు పైగా వెచ్చించనున్నట్లు ప్రకటించారు. మైలవరంకు చెందిన హారిక అనే క్రికెట్ క్రీడాకారిణికి రూ.25 వేల నగదు ప్రోత్సాహకాన్ని తక్షణమే అందజేశారు. అలాగే ఈ పాఠశాలలో చదివే అన్ని తరగతుల విద్యార్థినులకు మొదట స్థానాలలో నిలిచి ప్రతిభ చూపిన వారికి రూ.1 లక్ష ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని ప్రకటించిన. ఏ.పి.హెచ్.ఎం.ఈ.ఎల్ నుంచి రూ.8 లక్షలు సి.ఎస్.ఆర్ నిధులు కేటాయిస్తానని వెల్లడించారు. దీనితో విద్యార్థినుల తల్లిదండ్రులు, పిల్లలు హర్షధ్వానాలతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు కొడాలి వినోద్ విద్యార్థుల కోసం ముందడుగు.

25000 సొంత నిధులతో విద్యార్థులకు వాష్ బేసిన్లు, పైపులైన్,వాటర్ ట్యాంక్ పనులు పూర్తి.

కైకలూరు, డిసెంబర్ 5 (వార్తా ప్రభ) కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం,ముదినేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలల తరబడి కొనసాగుతున్న శానిటేషన్ సమస్యకు స్థానిక నాయకుడు కొడాలి వినోద్ ముందుకు వచ్చి ఆదర్శప్రాయమైన సేవాతత్వాన్ని ప్రదర్శించారు. కళాశాలలో విద్యార్థులు చేతులు కడుకునేందుకు సరైన సౌకర్యం లేక, డ్రైనేజీ నీరు అక్కడే నిలిచిపోయి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న విషయం కళాశాల యాజమాన్యం వినోద్ దృష్టికి తీసుకెళ్లింది.ఇది విన్న వెంటనే ఎటువంటి ఆలస్యం చేయకుండా, వెంటనే పరిష్కారం చూపాలన్న దృఢ సంకల్పంతో కొడాలి వినోద్ గారు 25,000 రూపాయల సొంత నిధులతో కళాశాలలో వాష్‌బేసిన్లు, కొత్త పైపులైన్, వాటర్ ట్యాంక్ ఏర్పాటు పనులను ప్రారంభించి పూర్తి చేయించారు.విద్యార్థుల ఆరోగ్య భద్రత, పరిశుభ్రమైన వాతావరణం అందించడమే తన ప్రాథమిక కర్తవ్యమని పేర్కొంటూ వినోద్ చేసిన ఈ సేవ స్థానికంగా విశేషాభినందనలు పొందుతోంది. ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సౌకర్యాల సమస్యలను పరిష్కరించేందుకు నాయకులు ఇలా ముందడుగు వేయడం చాలా అరుదుగా కనిపించే విషయం.కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కొడాలి వినోద్ సేవాతత్వాన్ని, స్పందనను ప్రశంసిస్తూ "విద్యార్థుల కోసం తక్షణమే చర్య తీసుకునే నాయకుడు మా ప్రాంతంలో ఉండటం గొప్ప అదృష్టం" అని కొనియాడుతున్నారు.స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం ఏర్పరచడంలో ఆయన చేసిన ఈ ప్రయత్నం కైకలూరు నియోజకవర్గంలో సేవా మనసున్న నాయకుడిగా వినోద్ పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లింది.ఇలాంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలు ప్రాంతంలో ఇతర నాయకులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా మెగా పేరెంట్ టీచర్స్ డే.

మచిలీపట్నం డిసెంబర్5 :(వార్తా ప్రభ ప్రతినిధి) శుక్రవారం స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీఎంసీ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతు అకడమిక్ పురోగతి విషయం లోనే... అధ్యాపకుల పాత్ర ఉంటుందనీ,వ్యక్తిగత విషయాలు నైతిక విలువలు పెద్దలను గౌరవించడం క్రమశిక్షణ వంటి అనేక అంశాలకుతల్లిదండ్రులే మార్గదర్శకులు అని.... అన్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోనకల్లా బుల్లయ్య మాట్లాడుతూ ఒక విద్యార్థి సహనంతో శ్రద్ధతో విద్యను అభ్యసించాలంటే అధ్యాపకులు పాత్ర కీలకం అన్నారు మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతు భావి పౌరులను తీర్చిదిద్దడంలో గురువులతో పాటు తల్లి దండ్రులకు కూడా సమాన బాధ్యత ఉంటుందనీ, మెగా పేరెంట్స్ మీటింగ్ నిదర్శనం అన్నారు. ప్రిన్సిపాల్ పి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లొ తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి, గడ్డం రాజు అధ్యాపకులు లంకిశెట్టి హరనాథ్ బాబు. హిరణ్మయి శ్రీనివాస్ శిరీష తదితరులు పాల్గొన్నారు

కెయూ లో స్పాట్ అడ్మిషన్లు.

మచిలీపట్నం డిసెంబర్5 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణా విశ్వవిద్యాలయం లో పిజి కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థుల కోసం ఈ నెల 8 వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా. ఎల్ సుశీల తెలిపారు. పిజి కోర్సుల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్షకు హాజరు కానీ వారు, అర్హత సాధించని వారు కూడా అర్హులేనని తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో తమ సర్టిఫికెట్లతో 8 వ తేదీన అభ్యర్థులు స్వయంగా రిపోర్ట్ చేయవచ్చని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న టీడీపీ నాయకులు

రెడ్డిగూడెం డిసెంబర్ 5(వార్తాప్రభ ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెడ్డిగూడెం మండలం రెడ్డీగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి మరియు టీడీపి నాయకులు గోగులమూడి రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి కార్యక్రమం ను ఉద్దేసించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొస్తుందని తల్లిదండ్రులు మీ పిల్లలపై శ్రద్ధ చూపించాలని స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత స్కూల్లో ఉపాధ్యాయులు హెూం వర్క్ ఏం ఇచ్చారని , పిల్లలు యొక్క ప్రవర్తన ఎలా ఉందో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిని బాధ్యత ఉందని తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని, చదువుతోపాటు ఆటపాటలలో కూడా ముందుండాలని తెలియజేశారు. విద్యా వ్యవస్థలో మార్పులకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.

కలిదిండి డిసెంబర్ 5 (వార్తా ప్రభ) ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు డా. కామినేని శ్రీనివాస్ ఈరోజు కలిదిండి మండలంలోని కొండూరు, పోతుమర్రు గ్రామాలలో నరేగా నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రూపురేఖలు వేగంగా మారుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసికట్టుగా నియోజకవర్గ అభివృద్ధికి విశేష సహకారం అందిస్తున్నాయని తెలిపారు. ఆ కార్యక్రమాల్లో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.సీసీ రోడ్లు పూర్తికావడంతో గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభం అవుతాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి నియామకం

విస్సన్నపేట డిసెంబర్5 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డికి వైసిపి ఏపీ స్టేట్ సంయుక్త కార్యదర్శిగా నియామక పత్రాన్ని వైసీపీ రథసారథి వైయస్ జగన్మోహన రెడ్డి అందించినట్లు ఆయన తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు పనిచేస్తానని చెప్పారు.

బి.సి.లకు చెందిన ఐపీఎస్, మాజీ ఐఏఎస్ అధికారులకు జగన్ క్షమాపణ చెప్పాలి.

డా. పోతుల నాగరాజు డిమాండ్.

అనంతపురం, డిసెంబర్5 :(వార్తా ప్రభ ప్రతినిధి)కుల అహంకారతోను, అవినీతి సొమ్ము తోను,క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ తో కళ్ళు నెత్తి కెక్కి మీడియా సమావేశం లో బలహీన వర్గాల కు చెందిన ఐపీఎస్ అధికారి గోపినాథ్ జెట్టి ని, మాజీ సీనియర్ ఐఏఎస్ అధికారి కిష్ణయ్య ని వాడు వీడు అని గౌరవము లేకుండా మాట్లాడిన జగన్ మోహన్ రెడ్డి, వారి ఇరువురికి వెంటనే క్షమాపణ చెప్పాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు డిమాండ్ చేశారు.జగన్ మీ లాగ తండ్రి అధికారం అడ్డం పెట్టుకొని వారు ఐపీఎస్ ఐఏఎస్ పోస్ట్ సంపాదించలేదనీ,, నీ మాదిరి అడ్డగోలుగా అవినీతి అక్రమాలు చేసి ఉద్యోగం చేయడం లేదన్నారు. మీ మాదిరి వారి సిబిఐ, ఈడి కేసులు, అక్రమ మద్యం, పరాకామని, ఇసుక వ్యాపారం, తదితర కేసులు వారి మీద లేవన్నారు.వారు గౌరవంగా ఉద్యోగం చేసుకొని జీవనం కొనసాగిస్తూ ఉంటే వారి ని మీ అగ్రకుల రాజకీయాల లో బలి చేయడానికి, మీరు చేసిన లుచ్చా పనులకు ఇద్దరు బిసి అధికారులను ఆగౌరవ పరిచే విధంగా మీ స్థాయి ని మరచి మాట్లాడుచున్నావ్ జాగ్రత్తగా నోరు తెరువు లేకపోతే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయో చూస్తావనీ డా. నాగరాజు హెచ్చరించారు.మీరు ముఖ్యమంత్రి గా పని చేసినపుడు ఎంత మంది నీ సామాజిక వర్గానికి చెందిన వారికీ పదవులు ఇచ్చి రాష్ట్ర ప్రజలను దోపిడీ చేసింది తెలియ లేదా, మీరు చేసిన దుర్మార్గాలకు మిమ్మల్ని ఏ విధంగా ఎన్నికలలో బుద్ధి చెప్పడము జరిగిందో మర్చిపోవద్దు. ఇప్పటికయినా బుద్ధి మార్చుకొని సమాజం లో అందరికి గౌరవం ఇచ్చే విధంగా నడుచుకుంటే మీకు మీ పార్టీ కి భవిష్యత్తు ఉంటది లేకపోతే డిపాజిట్ కూడా దక్కదని ఆయన హెచ్చరించారు.

మెగా పి.టి.ఎం... విద్యా విప్లవానికి శంఖారావం...

రంగన్నగూడెంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరిగిన పి.టి.ఎం. లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు, దాతలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు

హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 5(వార్తాప్రభ)రాష్ట్ర చరిత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలను ఒకే వేదికపై ఆత్మీయంగా కలిపే పాఠశాల పండగ కార్యక్రమం "మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్" అని ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దశ, దిశ నిర్దేశం మేరకు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆదేశాలతో, గన్నవరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుగారి సూచనలతో ఈరోజు ఉదయం బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, దాతలతో "మెగా పేరెంట్ టీచర్ మీటింగ్" జరిపి పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సామర్థ్యాలపైన సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థి, ఎస్.ఎమ్.సి సభ్యులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో దాదాపు 10వేల కోట్లు తల్లికి వందనం పేరిట జమ చేసిందని, రంగన్నగూడెం ఎం.పి.యు.పి. స్కూల్లో 79 మంది విద్యార్థులకు 10 లక్షల రూపాయలు జమ చేయటం జరిగిందని, రాష్ట్రంలో విద్యారంగం సమాజ భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధిస్తుందని గట్టిగా నమ్మే టి.డి.పి. నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యా సంస్కరణల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి ఎన్.ఆర్.ఐ. తుమ్మల రాంబాబు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన అమెరికా దేశంలో అమలు చేస్తున్న మెగా పి.టి.ఎం. విధానాన్ని ఆంధ్రప్రదేశ్ లో అమలు చేయటం గొప్ప విషయమని, విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా, మహిళల్ని గౌరవించేలా పాఠ్యాంశాలను రూపొందించటం, ప్రతి శనివారం నైతిక విలువల బోధన, ఆటపాటలతో పిల్లల మానిసిక వికాసానికి తోడ్పాటు అందిస్తూ "నోబ్యాగ్ డే" అమలు చేయటం విద్యార్థులకు ఎంతో ఉపయోగమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి జాస్మిన్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరార్థం మినీ ఫొటోస్టాట్ ప్రింటర్ ను ఏర్పాటు చేయాలని కోరగా గ్రామ పెద్దలు, ఆర్.ఆర్.డి.ఎస్. ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమావేశంలో 8వ తరగతికి చెందిన 8మంది విద్యార్థులు ఎన్.ఎం.ఏం.ఎస్. జాతీయ పరిక్షకు హాజరవుతున్నందున గ్రామ పెద్దలచే వారికి హాల్ టిక్కెట్లు అందజేసి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత కావాలని ఆశీస్సులు అందజేశారు.

తమ పిల్లలు ప్రగతి గురించి తెలుసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులు పై ఉంది-వక్తలు పిలుపు

పెనుగంచిప్రోలు, డిశంబర్ 5(వార్త ప్రభ) పాఠశాలల్లో తమ పిల్లల ప్రగతి గురించి తెలుసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పెనుగంచిప్రోలు స్వామి పుల్లయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గ్రాండ్ పేరెంట్ టీచర్స్ సమావేశము ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మార్కపుడి గాంధీ, మండల పరిషత్ మాజీ అధ్యక్షులువేగినటిగోపాలకృష్ణమూర్తి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉందని , ఆ దిశగా ఉపాధ్యాయులు కూడా చక్కటి పనితీరు కనబరుస్తున్నారని తెలిపారు. కేవలం ఉపాధ్యాయులపై మాత్రమే కాక తల్లిదండ్రులపై కూడా పిల్లలను క్రమశిక్షణలో ఉంచవలసిన బాధ్యత ఉందని, బాల్యంలో ప్రేమను చూపెడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ నేర్పవలసిన బాధ్యతను వారు గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు పాఠశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు గింజుపల్లి వినయ శేషు ఆఫీసు అవసరాల కోసం ముప్పది వేల రూపాయల విలువైన టేబుల్ కుర్చీలను ఉపాధ్యాయురా లు నల్లూరి పద్మ ద్వారా అందజేశారు. పాఠశాల పెయింటింగ్ వేయటానికి సహకార అందించిన దాత కాకాని బాలయ్య ఆడపిల్లల క్రీడా సామాగ్రికి ఎంత ఖర్చైనా తాను భరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాదాత కాకాని బాలయ్యకు అతిధులచే విశిష్ట సన్మానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు జంగం వీరమ్మ , పేరెంట్స్ కమిటీ చైర్మన్ బుద్ధవేమన, వార్డు సభ్యుడు మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్, ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ ,వేగినేటి రమణ, నల్లూరి పద్మ, పి ఉష, భారతి, ప్రమీల,వాణి ,త్రివేణి, స్వాతి శిల్ప, శ్రీదేవి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

విద్యార్థులను దేశానికి పనికొచ్చే శక్తులుగా తయారు చేయాలి..

ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య.....

పెనుగంచిప్రోలు, డిశంబర్ 5(వార్త ప్రభ) తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిరంతర సమన్వయం అవసరం అన్ని కేరళ తరహా విద్యావిధానం అమలు అవసరమని రాష్ట్ర ఐ.టి., మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో చేపట్టిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. జెన్ జీ కాలంలో విభిన్న రంగాల్లో సృజన అందరికీ అవసరం పుస్తకాలు చదవడం మనల్ని ఉన్నతంగా నిలబెడుతుందన్నారు. గ్రూప్ లైబ్రరీలు ఏర్పాటు కావాలనీ, గంజాయి, మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని కలిసికట్టుగా నిర్మిద్దామనీ జగ్గయ్యపేట నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్ల పాడు గ్రామం లో మెగా పేరెంట్ -టీచర్ సమావేశం లో శుక్రవారం పాల్గొన ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సుహృద్భావ సంబంధాలుండాలన్నారు. వారి మధ్య ఎంతటి మంచి వాతావరణం ఉంటే పిల్లల్లోనూ అట్లాంటి పాజిటివ్ దృక్పథం ఏర్పడుతుంది. జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ అనేది ప్రతి ఒక్కరికీ అవసరం. మీ వ్యక్తిత్వం లేదా చదువు విషయాల్లో గురువులు ఒక దెబ్బ వేస్తే దాన్ని సీరియస్ గా తీసుకోవల్సిన అవసరం లేదన్నారు. అవి మనం ఆకాశమంత ఎదిగిన తర్వాత గురువు ఆశీర్వాదాలుగా గుర్తుండిపోతాయని చెప్పారన్నారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలనీ, జ్ఞానం అనేది ఉన్నతమైనది, విస్తృతమైనదనీ, దాని కోసం నిరంతరం విద్యార్థులు సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతి లక్ష్మి, ఎం ఈ ఓ రవీంద్ర నాయక్, ఎంపిటిసి పొందూరు విజయ లక్ష్మి, సొసైటీ చైర్మన్ ఆత్తులురి అచ్యుత్ రావు, గ్రామ టిడిపి అధ్యక్షులు వలం కొండ నరసింహారావు, తోటేం పూడి మురళి, పొందూరు సుధాకర్, పి ఏ సి ఎస్ డై రెక్టర్ దోసపాటి వెంకట రావమ్మ, విద్యాకమిటీ చైర్మన్ అంకం ముత్తయ్య, హై స్కూల్ స్థల దాత కూచి రామకృష్ణ, మాజీ కో ఆ ప్షన్ సభ్యులు షేక్ సోందుమియా తదితరులు పాల్గొన్నారు...

సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంలో రాష్ట్రస్థాయి డాన్స్ పోటీలు

మొదటి బహుమతి సాధించిన నటరాజ నాట్య కళాక్షేత్రం కైకలూరు చిన్నారులు

కలిదిండి డిసెంబర్ 5 (వార్తా ప్రభ) కోరుకొల్లు సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం నిర్వహించిన రాష్ట్రస్థాయి నాట్య ప్రదర్శన పోటీలలో అన్ని జిల్లాల నుంచి ప్రతిభ వంతమైన బృందాలు పాల్గొన్నారు. విశాఖపట్నం, విజయవాడ, గూడివాడ, కైకలూరు,కలిదిండి వంటి ప్రాంతాల నుంచి ఎంతో మంది ప్రతిభావంతులు పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ ప్రతిష్టాత్మక పోటీలో నటరాజ నాట్య కళాక్షేత్రం, కైకలూరు చిన్నారులు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకొని సమూహ నాట్య విభాగంలో మొదటి బహుమతి సాధించారు. అదేవిధంగా సోలో విభాగంలో చిన్నారి రచకుల జుహిత మొదటి స్థానాన్ని దక్కించుకుంది.వారి విజయంపై గురువులైన ముంగి కొండలమ్మ, వరలక్ష్మి(కైకలూరు సిస్టర్స్) హర్షం వ్యక్తం చేస్తూ, చిన్నారులు ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆత్మీయ సమావేశం.

గన్నవరం,డిసెంబర్5 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బాల్య వివాహరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రామవరప్పాడు లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఒక కీలకమైన అవగాహన కార్యక్రమం జరిగింది. పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (పి టి ఎం)లో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసిడిఎస్) సిబ్బంది బాల్య వివాహాల నిర్మూలన ఆవశ్యకతపై విస్తృత అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞతో అవగాహనఈ సమావేశంలో ఐసిడిఎస్ సిబ్బంది ప్రత్యేకంగా బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ ఒక ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ ప్రతిజ్ఞలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఐసిడిఎస్ సిబ్బంది మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే శారీరక, మానసిక, సామాజిక సమస్యల గురించి వివరించారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు చదువును కొనసాగించాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును ఏ విధంగా దెబ్బతీస్తాయో స్పష్టం చేశారు.తల్లిదండ్రులు, విద్యార్థులు తమ బిడ్డలకు తోటివారికి 18 ఏళ్ల వయస్సు నిండకుండా వివాహాలు చేయమని లేదా అటువంటి వివాహాలకు సహకరించమని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశం ద్వారా స్థానిక సమాజంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన పెరిగిందని, బాలికల విద్యకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని స్థానిక పెద్దలు అభిప్రాయపడ్డారు. బాల్య వివాహాల నిర్మూలనలో ఐసిడిఎస్, విద్య శాఖ, తల్లిదండ్రుల సమన్వయం ఎంతగానో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

ఘనంగా పేరెంట్స్ సమావేశాలు

కిర్లంపూడి డిసెంబర్5 :(వార్తా ప్రభ ప్రతినిధి) కిర్లంపూడి మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులు విద్యకు పెద్దపేట వేస్తున్నారని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. కిర్లంపూడి కొక్కొండ రామశేషగిరిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ డే సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణి కుమారి ఆధ్వర్యంలో సర్పంచ్ గుడాల శ్రీ లత రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ విచ్చేశారు.వారికి ముందుగా ఎన్ సిసి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం సభలో పాల్గొన్నారు. విద్యార్థులు అలరించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనను తిలకించారు. చదువుకో పోతే వచ్చే నష్టాలు నాటికలను విద్యార్థులు ప్రదర్శించారు. పిల్లల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న పథకాలాన్ని సద్వినియోగం పరుచుకోవాలని విద్యార్థుల విద్యను ప్రభుఅభ్యసించిత్వం పెద్దపీట వేస్తుందని వాటిని ఉపయోగిఃచుకుని విద్యారులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు చదరం చంటిబాబు కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చిన్నబాబు జిల్లా టిడిపి నాయకులు తూము కుమారు ,ఎస్ఎస్ రామ్ కుమార్ విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ళ బాబులు, అనుకుల శ్రీకాంత్, భూపాలపట్నం ప్రసాద్, కాళ్ల వెంకటేష్ , దాడిచిన బుజ్జి ,గౌతమ్, చిన్న, గోకేడ ప్రసాద్, పాల్గొన్నారు. అలాగే బూరుపూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు మాధవి విద్యా కమిటీ చైర్మన్ పి వెంకట రమణ ఎంపిపి పాఠశాల హెచ్ఎం కంకిపాటి ఆదినారాయణ మూర్తి ,విద్యా కమిటీ చైర్మన్ గొల్లపూడి శ్రీనువాస్, సర్పంచ్ ఆశపు రామలక్ష్మి ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాఠంశెటి రవి ఈ కార్యసందర్భంగాక్రమాలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులు తల్లిదండ్రులను ఉద్దేశించిన మాట్లాడుతూ పిల్లల చదువులు యొక్క బాధ్యత తల్లిదండ్రులపై ఆధారపడి ఉందనారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులు ఎదుగుదలకు అన్ని విధాల కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలలో బాలుకుల చిన్నోడు, కర్నాకుల పెద్దకాపు, స్వామి, కర్ని శ్రీను, కర్నాకుల సత్తిబాబు,పి.గణేష్ ,బాలిన వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఆసపు రామలక్ష్మి, వీరభద్రరావు, స్కూల్ చైర్మన్ లు పి.వెంకట్ రమణ,ఉపాధ్యాయులు జయశ్రీ మంగాలక్ష్మి వై.వరలక్ష్మి అబ్జర్వర్ సి. రఘుబాబు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడటం కోసమే మెగా పేరెంట్స్ మీట్ -ఎల్.బాలు

మైలవరం రెసొనెన్స్ కళాశాలలో విజయవంతం గా ముగిసిన మెగా పిటిఎం 3.0

మైలవరం డిసెంబర్5 :(వార్తా ప్రభ ప్రతినిధి):విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడటం కోసమే రాష్ట్ర ప్రభుత్వ మెగా పేరెంట్స్ మీట్ 3.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల విద్యాశాఖ అధికారి-2 ఎల్.బాలు నాయక్ వెల్లడించారు.మైలవరం పట్టణంలోని రెసొనెన్స్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా పిటిఎం 3.0 కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బాలు నాయక్ ఉపాధ్యయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపట్టిన విద్యా కార్యక్రమాలు, క్రమశిక్షణ, పరీక్షా సిద్ధత, కెరీర్ మార్గదర్శకత వంటి కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు.తమ పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు కోరుకుంటారని అయితే తమ పిల్లలు ఎలా చదువుతున్నారో వారి ప్రోగ్రెస్ రిపోర్ట్ గురించి ఎప్పటికప్పుడు కళాశాలకు వచ్చి తెలుసుకోవ లసిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు.మెగా పిటిఎం 3.0 కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, ప్రవర్తన, పరీక్షా ఫలితాలు వంటి ముఖ్య అంశాలపై అధ్యాపకులతో సవివరంగా చర్చించారు.రెసొనెన్స్ కళాశాల యొక్క నాణ్యతా ప్రమాణాలను ప్రతిబింబిస్తూ, మంచి సహకారంతో మెగా పిటిఎం 3.0 కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల తల్లిదండ్రులు తమ సంతృప్తిని వ్యక్తంచేశారు.ముఖ్యంగా విద్యార్థుల ప్రతిభను, వారి విజయాలను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రశంసా కార్యక్రమం అందరి ఆకర్షణగానిలిచింది.ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు కె. వెంకటేశ్వరరావు, గౌతమ్ , ప్రిన్సిపల్ , ఉపాధ్యయులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలను ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయ నిధి ముఖ్య ఉద్దేశం.

మాజీ కార్పొరేటర్ నవీన్ కుమార్.

జవహర్ నగర్ డిసెంబర్ 05: (వార్తా ప్రభ) నిరుపేదలను ఆదుకోవడం ముఖ్యమంత్రి సహాయ నిధి యొక్క ముఖ్య ఉద్దేశమని జిహెచ్ఎంసి జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి జవహర్ నగర్ 25వ డివిజన్ల లో ఉన్న ఉండవల్లి రమ్యకృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 24 వేల రూపాయలు చెక్కు మంజూరు అయింది. ఈ సందర్భంగా 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జమాల్ పూర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని గరీబోళ్లకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ముఖ్యమంత్రి నిధి నుండి అందడం ముదాబావమన్నారు. ఆపన్నులను ఎల్లవేళలా తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవడం ప్రభుత్వ ఘనత అన్నారు. అనంతరం ఉండవల్లి రమ్యకృష్ణ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే ఫ్రైడే నిర్వాహణ తో ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పోలీ క్లినిక్ రోడ్ ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు.అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే, డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటి లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.

కైకలూరు, డిసెంబర్ 5 (వార్తా ప్రభ) కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం రచ్చబండ" కార్యక్రమం కైకలూరు మండలంలో వేడిగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని కైకలూరు మండల పార్టీ అధ్యక్షుడు సింగంశెట్టి రాంబాబు (రాము) ఆధ్వర్యంలో ఆటపాక గ్రామం కాలువగట్టు వద్ద నిర్వహించారు.ఈ రచ్చబండకు

ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ విద్యను ప్రైవేటు చేతుల్లోకి ఇచ్చే ప్రయత్నం ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, దీనిని నిరోధించేందుకు కోటి సంతకాల ఉద్యమం ఒక చారిత్రాత్మక పోరాటమని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షుడు సమయం ఆంజనేయులు (అంజి), రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎండీ గాలిబ్ బాబు, మండల ఉపాధ్యక్షులు పెంటా అనిల్ కుమార్, పంజా రామారావు, రేగిశెట్టి రాము, ఈతకోట శీను, ఉండ్రామాట్ల యేసు కుమార్, కన్నా బాబు, పాణ్యం కిరణ్, సీతిరాల వంశీ, నేళటూరి సాల్మన్ రాజు, బోడిపోగు రాకేష్, కూనవరపు రాజశేఖర్, కుమ్మరికుంట మదన్, బంద్రపల్లి సుధాకర్ (బ్రూస్ లీ), దుర్గం ఏడుకొండలు, దుర్గం జకరయ్య, దేరంగుల శ్రీను, దుర్గం రామదాసు తదితరులు పాల్గొన్నారు.గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా హాజరై సంతకాల సేకరణలో పాల్గొని ఉద్యమానికి తమ మద్దతు తెలిపారు.కూటమి ప్రభుత్వ అన్యాయ విధానాలపై పోరాటం మరింత ఉధృతం కానుందని నాయకులు పేర్కొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి కలిసి పని చేయాలి - కాగిత

కృత్తివెన్ను,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : కృత్తివెన్ను మండలం సంగమూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ 3.0 ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చదువు అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన అవసరమని.. అలాంటి విద్యను పూర్తిస్థాయి వసతులతో ప్రతి ఒక్కరికి సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుందని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యకు అత్యంత ప్రాధాన్యతనను ఇస్తున్నదని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా ఇటీవల మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి పైగా ఉపాధ్యాయులను నియమించిందన్నారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించి, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ఆయా సబ్జెక్టులపై అవగాహన పెంచుతున్నామన్నారు. ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని అన్నారు అలాగే మల్లేశ్వరం మార్కెట్ చైర్మన్ గొడుగు తులసిరావు మండల అధ్యక్షులు నాగిడి చెన్నకేశవరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రానున్న పది పరీక్షలకు సంసిద్ధం కావాలని పాఠశాలకు తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీవీ ఎస్ సాయి మాట్లాడుతూ తమ పాఠశాలలో మంచి నీటి కొరత సమస్య ఉందని స్థానిక శాసనసభ్యులకు తెలియజేశారు దీంతో స్పందించిన శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాను అని అన్నారు పిల్లల సమస్యలు దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి డి సి చైర్మన్ నెక్కంటి భాస్కరరావు వాటర్ టిన్ లు ద్వారా త్రాగునీరు అందిస్తానని ఎమ్మెల్యేగా తెలియజేశారు ఉపాధ్యాయులు విద్యార్థులు డీసీ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచకర్ల సురేష్ టిడిపి ప్రధాన కార్యదర్శి యాదవ రెడ్డి కొండ అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ డైరెక్టర్ తిరుమణి చంద్రమౌళి కోమాళ్ళ పూడి నీటి సంఘం అధ్యక్షుడు కూనసాని శ్రీనివాస్ దేవస్థానం చైర్మన్ చిలుకూరు చంద్రశేఖర్ మండల బిజెపి నాయకులు కొక్కిలిగడ్డ యేసు రాజు నియోజకవర్గ కో కన్వీనర్ గంగరాజు కూనసాని చిన్న అధికారి అప్పి బిజెపి సీనియర్ నాయకులు దాసరి శ్రీను ఎంపీడీవో శ్రీనివాస్ తాసిల్దార్ శశి కుమార్ విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

అవధులు లేని ఆనందం ఆ తండ్రికి దక్కింది

విస్సన్నపేట,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఒక అరుదైన సంఘటన జరిగింది. వివరాలలోకి వెళితే పుత్రోత్సాహం తండ్రికి అంటే కొడుకు పుట్టినప్పుడు తండ్రికి కలిగే సంతోషం నిజమైంది కాదని ఆ కుమారుడు మంచివాడిగా ఎదిగి ప్రజలు చేత పొగడబడినప్పుడు కీర్తిస్తున్నప్పుడు వేలాదిమంది సమక్షంలో తండ్రి ఎదుట తమ కుమారుని గొప్పదనం గురించి వేయి నోళ్ళ పొగిడినప్పుడు మాత్రమే ఆ తండ్రికి నిజమైన ఆనందం లభిస్తుంది అనేదానికి ప్రత్యక్ష సాక్ష్యం ఎన్ఆర్ఐ సూపర్ స్టార్ టిడిపి యువ నాయకులు వల్లభనేని గిరిబాబు తోపాటు ఆయన తండ్రి వల్లభనేని వెంకటేశ్వరరావుకు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగిన సంయుక్త ఘనసన్మానమే ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పాలి. గత మూడు సంవత్సరాలుగా విస్సన్నపేట మండలంతో పాటు పలుచోట్ల ఆర్థిక ఇబ్బందులతో వైద్య సేవలు అందించేందుకు దేవాలయాలు మసీదులు చర్చిల నిర్మాణాలతో పాటు ఎన్నెన్నో గుప్త దనాలు అందించడం, విసన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి కొరకు రెండు లక్షల రూపాయలు ఆర్థిక చేయూత ఇవ్వటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. మెగా పేరెంట్స్ టీచర్స్ డే 3.0 సందర్భంగా దాతలను సన్మానించే కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం రంగా శోభా రాణి కి ఈ అరుదైన పురస్కారాన్ని అందించే గొప్ప అవకాశం ఆమెకు కలిగిందని సర్వత్రా అనుకుంటున్నారు. ఇది నిజంగా మరపురానిది మరువలేనిది మధురమైనది మహోన్నతమైనదని దశదిశలా వినిపిస్తుంది.

డీఎస్సీ 2025 ఉపాధ్యాయులను రోజుకో స్కూలుకు పంపించొద్దు..

● సరైన ప్రణాళిక లేక ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు . ● మానవ వంటలను ఉపయోగించుకోవడంలో అధికారులు విఫలం ● అధికారుల నిరంకుశ ధోరణి విడనాడాలి. ● క్లస్టర్ ఉపాధ్యాయులు మరియు ఎం.టీ.ఎస్ లకు పర్మినెంట్ ప్లేస్లు కేటాయించండి . ● ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి.

విజయవాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : ఎన్నో ఆశలతో ఉపాధ్యాయ వృత్తి లో అడుగుపెట్టిన డీఎస్సీ 2025 ఉపాధ్యాయులను క్లస్టర్ టీచర్ల పేరుతో ఎంఈవోలు సతమతం చేస్తున్నారని వీరిని రోజుకు ఒక స్కూలుకు పంపిస్తూ బోధన నుండి దూరం చేస్తున్నారని స్కూల్ అసిస్టెంట్లను సైతం ఎస్జిటిల స్థానంలో పంపించటం అత్యంత అవమానకరమని వెంటనే అధికారులు స్పందించి డిఎస్సీ 2025 క్లస్టర్ ఎస్జీటీ మరియు స్కూల్ అసిస్టెంట్లు, ఎంటిఎస్ లకు జాబ్ చార్ట్ ఇవ్వాలని కేవలం మెడికల్ లీవులు దీర్ఘ కాలిక సెలవులపై వెళ్లిన వారి స్థానంలో మాత్రమే వీరికి విధులను కేటాయించాలని రోజుకో స్కూలు పేరుతో ఇబ్బందులకు గురి చేయొద్దని ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎంఈవోలు క్లస్టర్ ఉపాధ్యాయులు మరియు ఎంటిఎస్ లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కేవలం ఒకరోజు సెలవు పెట్టిన పాఠశాలలకు సైతం ఎస్జిటీల స్థానంలో స్కూల్ అసిస్టెంట్లను పంపించడం సమంజసం కాదని వివరించారు. ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన క్లస్టర్ వ్యవస్థను వీరు నిర్వీర్యం చేస్తున్నారని ఉన్నత పాఠశాలలపై కూడా ఎంఈఓ పెత్తనం చేసేలా ఉండటం అత్యంత బాధాకరమనీ, ఈధోరణి అధికారులు విడనాడాలని కోరారు. ప్రతిరోజు మండలం నుండి ఈ చివరి నుంచి ఆ చివరకు పంపించటం సమంజసం కాదని వీరి సేవలను స్థానిక క్లస్టర్ పరిధిలో ఉపయోగించుకోవాలని ఏదైనా మెడికల్ లీవులు లేదా లేక దీర్ఘ కాలిక సెలవుల్లో ఉన్న వారి స్థానంలో ఉపయోగించుకోవడం లో అర్థం ఉంది కానీ సాధారణ సెలవులు పెట్టినా ఎస్జీటీల స్థానంలో కూడా కొంతమంది అధికారులు స్కూల్ అసిస్టెంట్లను పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత పాఠశాలలో మెడికల్ లీవులు లేదా సాధారణ సెలవులు పెట్టిన ఉపాధ్యాయ ఉపాధ్యాయుల స్థానంలో ఎలాంటి కేటాయింపులు లేకుండా కేవలం ప్రైమరీ పాఠశాలలకు మాత్రమే క్లస్టర్ ఉపాధ్యాయులు మరియు ఎంటిఎస్లను ఉపయోగిస్తున్నారని ఇది భావ్యం కాదన్నారు. అధికారులు ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కొప్పినీడి సూర్యప్రకాష్ కు ఘన సన్మానం

కృత్తివెన్ను,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : ఇటీవల డిస్ట్రిక్ట్ 201 వాకర్స్ ఇంటర్నేషనల్ నందు కేబినెట్ సెక్రటరీ గా ఎన్నికైన కొప్పినీడి సూర్య ప్రకాష్ ను శ్రీ ఉమా సోమేశ్వర వాకర్స్ అసోసియేషన్ మరియు శ్రీ ఉమా సోమేశ్వర మహిళా వాకర్స్ ఆర్వర్యం లో భీమవరం శ్రీ నల్లం వెంకట కృష్ణ నాగేశ్వరరావు కళ్యాణ మండపం నందు ఘనంగా సత్కరించారు.వీరితో పాటు 201 డిస్ట్రిక్ట్ ఎలెక్ట్ గవర్నర్ వడుపు గోపి,మరియు కేబినెట్ సభ్యులను,మరియు ఆల్ వాకర్ అసోసియేషన్ సభ్యులను సత్కరించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మెంటే పూర్ణ చంద్రరావు, కొప్పినీడి శ్రీనివాస్,సుంకర నరేష్ నాయుడు,కట్టా రాఘవులు,మాదాసు కనకదుర్గ, మెంటే లక్ష్మీ కాంతి, బండెల జ్యోతి, జవ్వాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.వీరందరికీ సూర్య ప్రకాష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

మండల కమిటీల నియామకానికి టిడిపి శ్రేణుల అభిప్రాయ సేకరణ

మోపిదేవి/అవనిగడ్డ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : తెలుగుదేశం పార్టీ కమిటీల నియామకానికి సంబంధించి ఏపీ ఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్ శ్రేణుల నుండి అభిప్రాయ సేకరణ చేశారు.అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని కోడూరు, మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండల పార్టీల నియామకానికి ఎస్ విహార్ హోటల్ వేదికగా పార్టీ శ్రేణుల అభిప్రాయాలు సేకరించారు.

మెగా పి.టి.ఎం. 3.0 విద్యా విప్లవానికి శంఖారావం..

గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : శుక్రవారం పట్టణం లోని పలు మున్సిపల్ స్కూళ్లలో మెగా పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక 18వ వార్డులో గర్ల్స్ హై స్కూల్ మరియు ఓల్డ్ టౌన్ స్కూల్ నందు మెగా పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి వార్డు ఇన్చార్జ్ అల్లాడ శీను, వార్డు యూనిట్ ఇంచార్జి దేవరపల్లి కోటి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ఉపాధ్యాయులను ఉద్దేశించి పిల్లలను ఉద్దేశించి మరియు పేరెంట్స్ ను ఉద్దేశించి ప్రభుత్వ యొక్క సంక్షేమ కార్యక్రమాలు తెలియజేశారు. రాష్ట్ర చరిత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలను ఒకే వేదికపై ఆత్మీయంగా కలిపే పాఠశాల పండగ కార్యక్రమం "మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్" అని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా, మహిళల్ని గౌరవించేలా పాఠ్యాంశాలను రూపొందించటం, ప్రతి శనివారం నైతిక విలువల బోధన, ఆటపాటలతో పిల్లల మానసిక వికాసానికి తోడ్పాటు విద్యార్థులకు ఎంతో ఉపయోగమన్నారు.

ఆత్మ విశ్వాసానికి, దృఢ సంకల్పానికి ఏ వైకల్యం అడ్డుకాదు..

గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక కె.టి.ఆర్. కాలేజీ రోడ్డు లో వున్న కెసి స్పోకెన్ ఇంగ్లీష్ విద్యాలయం ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు భాగవతుల కళ్యాణ చక్రవర్తి –కల్పన దంపతులను సన్మానించుకుని పిల్లలకు పండ్లు అందించటం జరిగింది. ఈ సందర్భంగా అధ్యకురాలు ఎం. దీవెన మాట్లాడుతూ ఆత్మ విశ్వాసానికి, దృఢ సంకల్పానికి ఏ వైకల్యం అడ్డుకాదు.. పట్టుదలతో సవాళ్లను అధిగమిస్తూ.. ప్రతి రంగంలోనూ నూతన శిఖరాలను అధిరోహిస్తున్న విభిన్న ప్రతిభావంతులందరికీ ప్రపంచ దివ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సెక్రటరీ. వి. ప్రతిమ, ట్రజరర్ ఎం. కృష్ణ కుమారి మెప్మా సిఎంఎం, సి.ఓ. లు, మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సార్.. సమస్యలను పరిష్కరించండి

● సీఎం చంద్రబాబుకు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : గుడివాడ నియోజకవర్గంలోని ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. గురువా రం రాత్రి అమరావతిలోని సీఎంఓ కార్యాలయంలో సీఎం చంద్రబా బును ఎమ్మెల్యే రాము కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే రాము సీఎం చంద్రబాబుకు వివరించారు. శుక్రవారం ఎమ్మెల్యే రాము గుడివాడలో మీడియాతో మాట్లాడుతూ సీఎంకు అందించిన ప్రతిపాదనాల వివరాలను వెల్లడిం చారు. గుడివాడ నియోజకవర్గంలో అత్యంత ప్రధానమైన సమస్యలలో ఒకటైన స్మశాన వాటికల ఏర్పాటు ఆవశ్యకతను సీఎంకు వివరించి పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశానన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్సీ, హిందూ, క్రిస్టియన్, ముస్లిం స్మశాన వాటికల ఏర్పాటు కోసం గుడివాడ పట్టణంలో 10 ఎకరాలు, నియోజకవర్గ వ్యాప్తంగా అవసరమైన ప్రధాన ప్రాంతాల్లో మరో 35 ఎకరాలు సేకరించాలని ప్రతిపాదనలు అందించామన్నారు. సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు ప్రతిపాదనలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేసినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. దేశంలో తొలిసారిగా ఆక్వా రైతుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమానికి నందివాడ మండలం ఎంపికైందని, ప్రాజెక్టు ముందుకు వెళ్లడంలో ఎదురవుతున్న సమస్యలను సీఎంకు వివరించానన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రైతుల పంటకు డిమాండ్ పెరగడమే కాకుండా, పంటపై రుణాలు పొందడంతోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు. యూనిక్ ఐడీలపై రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకుంటానని సీఎం పేర్కొన్నట్లు తెలిపారు.

ప్రతి రహదారిని బాగు చేయడమే నా లక్ష్యం : ఎమ్మెల్యే రాము

● రూ. 2.50 కోట్లతో బైపాస్ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే..

గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : ప్రాధాన్యత ప్రకారం గుడివాడ నియోజకవర్గంలో ప్రతి ఒక్క రహదారిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రణాళిక నిధులు రూ. 2.50 కోట్లతో చేపడుతున్న గుడివాడ బైపాస్ రోడ్డు అభివృద్ధి పనులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రహదారి అభివృద్ధికి చేపట్టనున్న పనుల వివరాలను ఆర్ అండ్ బి అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. రహదారికి ఇరువైపులా త్వరలో చేపట్టనున్న సిసి డ్రైన్ నిర్మాన పనుల నిమిత్తం.. మున్సిపల్ అధికారులతో కలిసి బైపాస్ రోడ్డు వెంబడి కాలినడకన నడుస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అత్యంత రద్దీగా ఉండే బైపాస్ రోడ్డు కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి అత్యంత దుర్భర స్థితిలో ఉందన్నారు. గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి గుప్పెడు మట్టి పోసిన పాపాన పోలేదని, గోతుల ప్రభుత్వ పాలనలో రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు అనేక నష్టాలు పడేవారన్నారు. ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలోనే అరవై లక్షల నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. గుడివాడ మార్చే లక్ష్యంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో నేడు 80 అడుగుల మేర 2.8 కిలోమీటర్ల వరకు రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించామని, త్వరలో రోడ్డుకు ఇరువైపులా రూ. 1.50 కోట్ల మున్సిపల్ నిధులతో సిసి డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి.ఈ. జె కామేశ్వరరావు, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ కమీషనర్ ఎస్. మనోహర్, ఇంజనీర్ ప్రసాద్, టిడిపి నాయకులు డా॥ గోర్జి సత్యనారాయణ, పండ్రాజు సాంబయ్య, ఏరియా హాస్పిటిల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోస్స్, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, రెండో వార్డ్ టిడిపి ఇన్చార్జ్ మాదాల సురేష్, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, రామిధేని వేణుబాబు, వసంతవాడ దుర్గారావు, వేశపోగు ఇమ్మానుయేలు, యార్లగడ్డ రవి, సమ్మెట బ్రహ్మజీ, మలిరెడ్డి ప్రభాకరరెడ్డి, మున్సిపల్ ఎం ఈ ప్రసాద్, ఆర్ అండ్ బి ఉద్యోగులు రామస్వామి, మహేష్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తుకు విద్యే అసలైన పునాది : ఎమ్మెల్యే రాము

–మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి విద్యే అసలైన పునాది అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక రాజేంద్రనగర్ లోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ అండ్ టీచర్ మీటింగ్ లో ఎమ్మెల్యే రాము శుక్రవారం పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అయనకు కరచాలనం అందించేందుకు విద్యార్థులు పోటీ పడ్డారు. తన సరదా మాటలతో ఎమ్మెల్యే విద్యార్థుల్లో మరింత జోష్ నింపారు. తొలుత సభా వేదిక విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడించిన ఎమ్మెల్యే రాము.. వారి సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ పని చేస్తున్నారన్నారు. పేరెంట్ –టీచర్ మీటింగ్‌ల ద్వారా తల్లిదండ్రులను నేరుగా విద్యా వ్యవస్థతో కలిపే ప్రయత్నం చేస్తున్నామున్నారు. పిల్లలే మన భవిష్యత్తు అని వారికి విద్యతో పాటు నైతిక విలువలను నేర్పించటం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. ముందుగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జనసేన గుడివాడ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, డివైఈవో కొండ మురళి, ఎంఈఓలు బాలాజీ, రజని, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అజరామం.. ఘంటసాల గానం

గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : గురువారం గుడివాడ మం॥ చౌటపల్లి గ్రేడ్ 3 శాఖ గ్రంథాలయం నందు నిర్వాహకుడు జీ రత్నచంద్ర ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అట్లూరి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు పాట ఉన్నంత కాలం ఘంటసాల సజీవంగా ఉంటారనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవిరినేని వెంకటేశ్వరరావు, సచివాలయం మహిళా పోలీస్ జ్ఞానేశ్వరి మరియు ఏఎన్ఎం నర్స మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మొహమ్మద్ ఫారఖ్ షిబ్లికి శుభాకాంక్షలు తెలిపిన షేక్ ముజాహిద్..

గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ గా నియమితులైన ఆత్మీయ సోదరుడు మొహమ్మద్ ఫరూఖ్ షిబ్లీ ని మిత్రులు ఫిరోజ్, ఇమ్రాన్ లతో షేక్ ముజాహిద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముజాహిద్ మీడియాతో మాట్లాడుతూ మొహమ్మద్ ఫరూఖ్ షిబ్లీ నాయకత్వంలో ఉర్దూ అకాడమీ మరింత అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో ఉర్దూ భాషాభివృద్ధికి, సంస్కృతి పరిరక్షణకు గొప్ప కృషి చేస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. ఉర్దూ భాషా సంస్కృతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, ఈ నియామ కం ద్వారా ఆ నిబద్ధత మరింత స్పష్టమైందని ముజాహిద్ అన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలి..

–రోటరీ గుడివాడ ఆధ్వర్యంలో హాల్లో యువత 2025 వికసిత్ భారత్ 2047..

గుడివాడ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ అధ్వర్యంలో ఆదిత్య డిగ్రీ కాలేజీ మీటింగ్ హాల్లో యువత 2025 వికసిత్ భారత్ 2047 కొరకు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డా. బుర్రా కరుణ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత రోజు రోజుకు విస్తరిస్తూ డ్రైవర్ తో పని లేకుండా వాహనాలు నడపటం, హోటళ్ళలో ఆహార పదార్థాల సరఫరాను రోబోలు అందించడం జరుగుతోందన్నారు. గతంలో ఒక కవి పాట రచించాలి అంటే ప్రశాంతమైన ప్రదేశంలో కూర్చుని, రోజుల తరబడి సమయాన్ని తీసుకుని రాసేవారన్నారు. అందుకు భిన్నంగా అర్టిఫిషియల్ ఇంజెలిజెన్సు తో నిమిషాల్లో పని పూర్తవుతోందన్నారు. యువతీ యువకులు చదువులో ఆటపాటల్లో రాణిస్తూ, మారుతున్న కాలానికి అనుగుణంగా సాగితే వికసిత్ భారత్ అనే నామకరణానికి న్యాయం చేసిన వారు అవుతారన్నారు. రోటరీ సభ్యులు జి టి ఎన్ వీరేంద్ర సాంకేతిక సహకారం అందించగా ప్రిన్సిపాల్ ఎం. రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం, ఎన్ ఎస్ ఎస్ కో అర్డినేటర్ సతీష్; రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు యలమంచిలి నాగేశ్వరరావు, గుళ్ళపల్లి కిరణ్‌బాబు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి, పూర్వాధ్యక్షులు అడుసుమిల్లి సుబ్రమణ్యేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావు, పొన్నూరు రామకృష్ణ, పి. రాజశేఖర్, సాగిరాజు ఉదయ భాస్కరరాజు, ఏ మహదేవ దేశాయ్, తుమ్మలపల్లి శివాజీ కుటుంబరావు, కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యం

● విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలి ● విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తెచ్చిన మంత్రి నారా లోకేష్ ● మెగా పేరెంట్స్ సమావేశంలో ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం.

రామచంద్రపురం, డిసెంబర్ 5 (వార్తాప్రభ) : విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యమని, వారి ప్రవర్తన పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురంలోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయోన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల హైస్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్లోనూ శుక్రవారం జరిగిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు సోషల్ మీడియా, చెడు సహవాసాలు ద్వారా పెడ దారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రవర్తనపై స్కూల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో బృహత్ సమావేశాలు(మెగా పిటిఎం) నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగగలం అనే జీవిత సత్యాన్ని గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు విద్యాసంస్థల్లో నిబంధనలు కఠిన తరం చేసి విద్యార్థుల ప్రవర్తన పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి లు మాట్లాడుతూ మెగా పేరెంట్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు, సలహాలు తీసుకోవటం ద్వారా పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి వీర్రాఘవరెడ్డి, ఐ సి డి ఎస్ సిడిపిఓ వివి వరహాలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, మేడిశెట్టి శేషారావు, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ శ్రీనివాస్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య దశలోనే విద్యార్థులకు ఆధునిక విద్యను అందించవచ్చు-డా.బి.శివ హరి ప్రసాద్

–ఐదవ రోజు మొరుసుమిల్లిలో డ్రాప్ ఔట్స్ , ఇంటింటి సర్వే

మైలవరం,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : ప్రాథమిక విద్య దశలోనే విద్యార్థులకు ఆధునిక విద్యను అందించవచ్చు అని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్ అన్నారు.కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన మొరుసుమల్లిలో జరుగుతున్న స్పెషల్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు గ్రామంలో "డ్రాప్ ఔట్స్ , ఇంటింటి సర్వే మరియు డిజిటల్ శిక్షణా తరగతులు "అనే అంశాలపై అవగహన కల్పించారు.డా.బి.శివ హరి ప్రసాద్ ప్రాథమిక విద్య దశలోనే బాల బాలికలు ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్స్ (IFP's) మీద విద్యాభ్యాసం చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. డిజిటల్ ఉపకరణాలైన IFP's, SMART TV అండ్ Biju's content వలన తరగతి గదిలో విద్యార్థి ఆధునిక విద్యను పిల్లలకు అందించవచ్చని తద్వారా గవర్నమెంట్ స్కూల్ లో విద్యార్థులు నమోదు ను పెంచవచ్చని, ప్రభుత్వ అధ్యాపకు లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే టూల్స్ మీద శిక్షణ పొందితే వారి వారి స్కూల్స్ లో వీటిని ఉపయోగించి విద్యాబోధన చేయవచ్చ ని తెలిపారు.ఈ విధానం వల్ల విద్యార్థులకు మంచి భవిష్య త్తుని ఇచ్చిన వారమవ తామని సూచించారు.అనంతరం యన్.యస్.యస్ వాలంటీర్లు మొర్సుమల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థుల స్కూల్ డ్రాప్ ఔట్స్ వివరాలను మరియు "ఇంటింటి సర్వే" ఇది ప్రభుత్వాలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి గణాంకాలను సేకరించడం. వలన ప్రభుత్వ పథకాలు, విధానాల రూపకల్ప నకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో కళాశాల యన్.యస్.యస్. ఇన్ ఛార్జ్ ఎస్.ఉమామహేశ్వర రెడ్డి,చల్లా సుబ్బారా వు, వివిధ విభాగాల యన్.యస్.యస్. ఇన్ ఛార్జ్ లు,యన్.యస్.యస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

చట్టసభలలో ఓబీసీ రిజర్వేషన్లు అమలు టీడిపి లక్ష్యం

గుంటూరు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి చట్ట సభలలో ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నది తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని దాని దృష్టిలో పెట్టుకొని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గల్లా మాధవి పేర్కొన్నారు. అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 15,16 వ తేదీల్లో ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని, దీనికోసం ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని, కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీలు చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్ను గల్లా మాధవి తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ టిడిపి ద్వారానే బీసీల సమగ్ర అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. చట్టసభలల్లో ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని దీనికోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు బీసీలు చేస్తున్నటువంటి ఆందోళనకు ఆమె సంఘీభావాన్ని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే బీసీల సామాజిక అభ్యున్నతి, ఆర్థిక సాధికారత, రాజకీయ సమానత్వం సిద్ధిస్తుందని మాధవి పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సైతం బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని, దీనికోసం కేంద్రం వద్ద కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని ఆమె గుర్తు చేశారు. బీసీలకు సామాజిక రక్షణ చట్టం అమలు చేసేందుకు తగిన కార్యాచరణ రూపకల్పన జరుగుతుందని, ఆమె ఓబీసీ సంక్షేమ సంఘం నేతలకు తెలిపారు.అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 15, 16 వ తేదీల్లో చట్టసభల్లో ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు దేశంలో ఆరు రాష్ట్రాలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీన్ని సాధించుకునేందుకు స్థానిక సంస్థల బీసీ ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు చలో ఢిల్లీ రావాలని వరప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు. ఓబీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర గౌరవ సలహాదారులు రాజపుత్ర సత్యం సింగ్ మాట్లాడుతూ దేశంలో అత్యంత వెనుకబడి ఉన్నటువంటి అన్ని వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉందని కానీ 52% పైగా జనాభా గలిగినటువంటి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం విచారకరమని, ఓబిసి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని దేశంలో అన్ని రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయని, ఈ విషయంపై ఓబిసి వర్గానికి చెందిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధాన నిర్ణయం తీసుకొని ఓబీసీ వర్గాల అభ్యున్నతికి బాటలు వేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. ఓబీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనిదే గోపికృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని ఓబిసి కులాల విద్యార్థులకు జాతీయ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకాన్ని వర్తింపజేయాలని, దేశంలో పరిశోధనాత్మక విద్యకు ప్రాధాన్యత కల్పించి ప్రతి రీసెర్చ్ స్కాలర్ విద్యార్థికి 30 వేల రూపాయలు స్టైఫండ్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పరుచూరి సంజీవరావు, రాచకొండ లక్ష్మయ్య, కే కిరణ్ కుమార్, ఓబీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మన్యం అంకమ్మ, నగర కార్యదర్శి చల్ల శిరీష, ఎం లక్ష్మీ ప్రసన్న, టిడిపి నాయకులు దోవ లక్ష్మయ్య, బట్టు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దిగ్విజయంగా చింతపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెగా పేరెంట్స్ మీటింగ్

కైకలూరు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపాడు నందు, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 దిగ్విజయంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పెద్దలు, మండవల్లి మండల అభివృద్ధి అధికారి, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.విద్యార్థులు చక్కటి నాట్య ప్రదర్శన, నాటికలు, రకరకాలైన స్కిట్ లతో గ్రామ-స్తులను చక్కగా ఎంటర్టైన్ చేయడం జరిగింది. గ్రామస్తులు, పెద్దలు అందరు కూడా చాలా సంతోషించారు.రకరకాలైన పిల్లల కార్యక్రమాలతో కార్యక్రమం ఆద్యంతం చక్కగా ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది. ప్రతి తల్లిదండ్రులు వచ్చి వారి, వారి పిల్లల ప్రోగ్రెస్ ఎలా ఉంది.వాళ్ళు ఎలా చదువుతున్నారు అనేది ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అన్నింటి కంటే ముందుగా చక్కగా గ్రామస్తులందరినీ, అధికారులని, పెద్దల్ని, తల్లిదండ్రులని పాఠశాలలోకి మేళతాళాలతో ఆహ్వానించడం జరిగింది. పిల్లలు, ఉపాధ్యాయుల చక్కటి ఉపన్యాసాలు పేరెంట్స్ ని సంతృప్తిపరిచాయి. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఈ పాఠశాలకు 10వ తరగతి లో మంచి ఫలితాలు తీసుకురావడానికి అందరూ నిర్ణయించడం జరిగింది. తల్లిదండ్రులు సమావేశం అనంతరం, చక్కటి విందు భోజనంతో ఆహ్లాదమైన వాతావరణంలో చక్కగా సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకి గ్రామ పెద్దల మరియు ప్రధానోపాధ్యాయులతో బహుమతులు ఇప్పించడం జరిగింది. కార్యక్రమం లో తల్లిదండ్రులు అందరు కూడా సంతోషకరంగా ఉన్నట్లు కనిపించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భలే భాగ్యలక్ష్మి గారు ఉపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ గారు అలాగే గ్రామ పెద్దలు అందరూ కూడా పాల్గొని సంతృప్తి ని వ్యక్తం చేశారు.

22ఏ భూముల దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలి

● కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ● అవనిగడ్డలో భూముల క్రమబద్ధీకరణ దస్తావేజులు, పట్టాల పంపిణీ.

అవనిగడ్డ,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : 22ఏ భూముల వారు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. శుక్రవారం అవనిగడ్డ రెవిన్యూ హాలులో జీఓ నెంబర్-30 ద్వారా ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విచ్చేసి నివాసితులకు క్రమబద్ధీకరణ పట్టాలు, రిజిస్ట్రేషన్ దస్తావేజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 22ఏ భూముల సమస్యల పరిష్కారం కోసం కాగితాలు పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ముందుగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే తాము వాటిని క్రమపద్ధతిలో పరిష్కారం చేస్తామని ప్రకటించారు. నలభై ఏళ్ళుగా నివసిస్తున్నా ఇంటి స్థలంపై ఎటువంటి హక్కు లేని పేదలను గుర్తించి, నలభై మందికి హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరించి రిజిస్ట్రేషన్ దస్తావేజులు, పట్టాలు అందించి వారికి హక్కులు కల్పించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఈ సమస్యను ప్రతినిత్యం తన దృష్టికి తీసుకువస్తూ వేగవంతమైన పరిష్కారం అందించడంలో కీలక పాత్ర వహించారన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పేదలు తాము నివసించే భూమి తమ ఆధీనంలో ఉన్నప్పటికీ గత కొన్నేళ్లుగా ఎలాంటి హక్కులు లేక ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వారి సమస్యలు గుర్తించి వారి భూములు క్రమబద్ధీకరించి హక్కులు కల్పించడంలో కీలక పాత్ర వహించిన జిల్లా కలెక్టర్ బాలాజీ సేవలు ప్రశంసనీయం అన్నారు. కలెక్టర్ బాలాజీ చేపట్టిన ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములైన తహసీల్దార్ నాగమల్లేశ్వరరావును, రెవెన్యూ కార్యాలయ సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. 22ఏ భూముల దరఖాస్తులు జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఆన్లైన్ ద్వారా సమర్పించాలని సూచించారు. అనంతరం పేదలకు రిజిస్ట్రేషన్ దస్తావేజులు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదోన్నతితో కూడిన బదిలీపై వెళుతున్న తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు దంపతులను కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, ఎంపీడీఓ మరియాదేవి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాను ఎంచుకున్న రంగంలో రాణించిన రంగారావు : స్రవంతి ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని

● అలుపెరుగని అక్షర వీరుడు తాడి రంగారావు ● యువతరానికి స్ఫూర్తి : మేడేపూడి రాజా

హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : సీనియర్ జర్నలిస్ట్,సీనియర్ ఫోటో గ్రాఫర్,లయన్ తాడి రంగారావు జన్మదిన వేడుకలు శుక్రవారం హనుమాన్ జంక్షన్ నాగరాజు గార్డెన్స్ లో హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్స్ & వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయ్ కుమార్,ట్రజరర్ గంటా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్ మాట్లాడుతూ తన రంగంలో తాను రాణించటమే కాకుండా అయనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకున్న రంగారావు అభినందనీయడని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ మేడేపూడి రాజా మాట్లాడుతూ మా అందరికి పెద్దగా పెద్ద మనసుతో అందరికి తలలో నాలుకలా ఉంటారన్నారు.అందుకే అయనంటే మాకందారకు అభిమానమన్నారు. సీనియర్ జర్నలిస్ట్ చలమలశెట్టి శ్యామ్ మాట్లాడుతూ అందరికి ఆప్తుడుగా,అజాత శత్రువుగా ఉన్న ఆయన అడుగుజాడల్లో ఉన్న మాకు తల్లి తండ్రి గుర్తుకు వస్తారన్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయ్ కుమార్ రంగారావు పై రచించి రూపొందించిన సాంగ్ ను ఈ సందర్భంగా విడుదల చేశారు. ప్రత్యేకంగా రూపొందించిన నిలువెత్తు చిత్రాన్ని బహుకరించారు. ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన ఈ కారక్రమంలో ఇంకా కాకుల శ్రీనివాసరావు,ముప్పాళ్ళ కిరణ్ కుమార్,తోట శ్రీనివాసరావు, యనమదల ఈశ్వరతేజ, తాడి నాగేశ్వరరావు, ముల్లంగి కుమార్, లయన్ కళ్ళేపల్లి నారాయణరావు, గార్లపాటి రాజేశ్వరరావు, వేల్పూరి రంగబాబు, తొమ్మండ్రు రమేష్,తొమ్మండ్రు సతీష్ వర్మ,అంబళ్ళ వెంకట రంగారావు,మోగంటి కొండ,కొప్పుల మహేష్ కుమార్, తవ్వా సురేష్, దాసరి కళ్యాణ్,కోలపల్లి మల్లేశ్వరరావు,వీర్ల జోజిబాబు, నవులూరి సతీష్ కుమార్,కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ఇష్టపడి చదివించండి.. అప్పుడే వాళ్ళు స్థానంలో ఉంటారు..

–సేవాతత్పరులు "మయూరి" శ్యామ్

గూడూరు,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : మినీ గురుకుల బాలికల పాఠశాల నందు మెగా పి.టి.యమ్ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ పాల్గొని తల్లి తండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు మీ పిల్లలను ఇష్టపడి చదివించండి అప్పుడే వాళ్ళు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వచ్చి సమాజంలో గౌరవమైన జీవితం లభిస్తుందని అన్నారు. అలాగే యస్.యం.టి .కమిటి సభ్యులు అయినటువంటి శిరీష మరియు అంజలి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసగించారు.అలాగే హెడ్ మాస్టర్ కె.వి.రజిని కుమారి మాట్లాడుతూ తల్లిదండ్రులు బాల్య వివాహాల జరిపితే కలిగే నష్టాలను గురించి ప్రసంగించి ఆ తదుపరి అందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలిదండ్రులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.హెడ్ మాస్టర్ కే.వి . రజని కుమారి ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆడంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లలిత, పద్మావతి, రాజేశ్వరమ్మ , చంద్ర, అంకమ్మ, కల్పన, నాగూరమ్మ, లావణ్య , రమణమ్మ , తల్లిదండ్రులు మరియు విద్యార్థునులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది....

ఆకుమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లంకిశెట్టి లక్ష విరాళం..

పెడన,డిసెంబర్ 5 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం ఆకుమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ,15 డివిజన్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ లక్ష రూపాయలు విరాళంతో నిర్మించిన తరగతి గదులను శుక్రవారం లంకిశెట్టి దంపతులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం ఆకుమర్రు లో జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ తన పూర్వీకులు పుట్టిన ఆకుమర్రు గ్రామంలో తల్లిదండ్రుల పేరు మీద లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని గ్రామ అభివృద్ధి కోసం తమవంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఇటీవల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం రీజనల్ బ్యాంకింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో 5 లక్షల నిధులను పాఠశాల అభివృద్ధి కోసం అందించడం జరిగిందని బాలాజీ తెలియజేశారు. గ్రామాలలో విద్యార్థులు చదువుకుని ఎదగాలని గ్రామాలే భారతదేశానికి పట్టుకొమ్మలని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం విద్యార్థుల కోసం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు కేటాయిస్తుందని తెలియజేశారు ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలతో ఐఏఎస్ అయిన ముత్యాల రాజు నేటి యువతరానికి ఆదర్శప్రాయం అన్నారు. 15 వ డివిజన్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకుని ఎదగాలని సెల్ ఫోన్ కు టీవీలకు దూరంగా ఉండాలని అన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యలు విద్యార్థికి ఎంతగానో దోహదపడతాయని, క్రమశిక్షణ తప్పకుండా ఉండాలని అన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ గోపి నాగబాబు మాట్లాడుతూ ఆకుమర్రు గ్రామ అభివృద్ధిలో గతంలో పలు సహాయాలు అందించిన లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ నేడు లక్ష రూపాయలు తో గదులు నిర్మించడం వలన ఉన్నత పాఠశాలగా స్కూలును అప్ గ్రేడు చేసుకునే అవకాశం కలిగిందని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో స్కూల్ అభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేశారు. పాఠశాల అధ్యాపకులు ప్రధానోపాధ్యాయులు టీచర్లు పాఠశాలలో రంగురంగుల ముగ్గులతో పండగ శోభను తలపిస్తూ చక్కటి అలంకరణ చేసి తల్లిదండ్రులతో పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188